18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 11 అక్టోబర్ 2024 | పేజీలు 13

### పెన్నహోబిలంలో ధైర్యలక్ష్మి రూపంలో

# కొలువుదీరిన ఉద్భవలక్ష్మి అమ్మవారు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం దిగువున వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారు ఆశ్రయజ శుద్ధ అష్టమి గురువారం భక్తులకు ధైర్యలక్ష్మి రూపంలో దర్శనమిచ్చారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు ఉద్భవలక్ష్మి అమ్మవారిని పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి ధైర్యలక్ష్మి రూపంలో కొలువు తీర్చారు. అనంతరం అమ్మవారికి శాస్త్రోప్తంగా విశిష్ట అర్చనలు, విశేష పూజలు జరిపారు. తదుపరి సమస్త భక్త జనానికి అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకునేందుకు అనుమతించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని, ఆమె ఆశీర్వచనం అందుకొని, వారి మొక్కులు తీర్చు కున్నారు. తదనం తరం భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అమ్మవారి దర్శనా ర్థం మండల వ్యాప్తంగా పలు ఆలయాల్లో భక్తులు పోటెత్తారు. దుర్గాష్టమి పురస్కరించుకొని ఆలయాలు విద్యుత్ దీపకాంతులతో నూతన శోభను సంతరిం చుకున్నాయి. ఈ కార్యక్ర మంలో అర్చకులు గుండు రావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘు వేంద్ర, నరసింహులు, దండా వెంకటేశులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# భో 'అనకొండ'!!

## మాయల్ పాయల్.. పాయల్..




అనంత రూరల్‌లో ఎటు చూసినా కుప్పలు తెప్పలు

రూ, కోట్ల అక్రమాస్తుల పడగకు ఓ సిఐ, ఓ సర్వేయర్, ఓ సబ్ రిజిస్ట్రార్ సిబ్బంది సహకారం

స్థానిక నేతలను ప్రలోభాలలో పడేసి విలువైన పరుల భూములు హాం ఫట్

ఇదిగో మరికొన్ని భో " మధు మోసాలు పక్కా ఆధారాలతో "

- వాస్తవాలు వెలుగులోకి తెచ్చేందుకు సహకరించిన ఎన్ డి పి సూర్య ఆర్ఎంపై మందు మధు కారు కూతలు
- తాజాగా వక్ర పనులకు ఎమ్మెల్యే పేరును విరివిగా వాడుతున్న వైనం..

మధు నువ్వు రాయల్ కాదు.. ఓ మాయల్. ఓ భో "అనకొండ. గౌరవప్రదమైన ఓ రాయల్‌గా కాకుండా అంతటా మాయల్ పాయల్ పాయల్ గా నీవు చేసిన మోసాలు కుప్పలు తెప్పలుగా బయటకు వస్తున్నాయి. తస్మాత్ జాగ్రత్త. నోరు అదుపులో పెట్టుకో అత్త మీద కోపం దుత్త మీద చూపించేలా ఉన్నది ఉన్నట్లుగా వాస్తవాలను బహిర్గతం చేసేందుకు పత్రికా బృందానికి సహకరించిన "నేటి దినపత్రిక సూర్య" రీజినల్ మేనేజర్ పై మందు మధు కారు కూతలు కుస్తే సహించం.

■ అనంతపురం టౌన్, మేజర్ న్యూస్

04 పేజీలో

### చెడుపై మంచి సాధించిన విజయానికి

# ప్రతీక విజయదశమి

**- జిల్లా ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



అనంతపురం మేజర్ న్యూస్ : చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి పండుగ అని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అన్నారు. జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతుల తో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్కరి కుటుం బానికి విజయాలు వరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలను మంత్రి తెలియజేశారు. దసరా హిందువులకు ముఖ్యమైన పండుగని, ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులతో కలిసి పదవ రోజు విజయ దశమి కలసి దసరా పండుగ జరుపు కుంటారని, ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చే పండుగ అన్నారు. ఈ పండుగను నవ రాత్రి, శరన్నవరాత్రి అని అంటారని, శరదృతువు ఆరంభం లో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చిందన్నారు. విజయ దశమి పండుగ సందర్భంగా దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్క కుటుంబాలకు ఉండాలని, అందరూ అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరకున్నారు.

### తాత ఆశయం నెరవేర్చిన

# బండారు శ్రావణిశ్రీ



తమ తాత కీర్తిశేషులు బండారు నారాయణస్వామి జీవితకాల కోరిక టిడిపి పార్టీలో శింగనమల నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే కావడమే అని ఆయన ఎన్నో మార్లు టిడిపి టికెట్ వచ్చిన పార్టీ అధిష్టానం ఆదేశించడంతో ఎమ్మెల్యే టికెట్‌ని కూడా త్యాగం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు.

శింగనమల, మేజర్ న్యూస్ : మా తాత బండారు నారాయణస్వామి,మా నాన్న బండారు రవికుమార్ ఆశయం ఒకటేనని శింగనమల నియోజకవర్గం నుండి ఒక్కసారైనా ఎమ్మెల్యేగా గెలవాలన్నది వారి లక్ష్యమని తెలియజేశారు. అయితే వారి ఆశయం వారి కోరికను తాను నెరవేర్చడం తన నిజ జీవితంలో మరచిపోలేని విషయమనీ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శింగనమల నియోజకవర్గ ప్రజలందరికీ తాము జీవిత కాలం అంతా రుణపడి ఉంటామని తెలియజేశారు. నియోజకవర్గంలోని టిడిపి నాయకులకు, కార్యకర్తలకు తమ కుటుంబం ఎళ్ళవేళలా రుణపడి ఉంటుందని తెలియజేశారు.

04



ఎన్నోసార్లు పార్టీ అధిష్టానం ఆదేశాలతో ఎమ్మెల్యే టికెట్లు త్యాగం చేసిన బండారు కుటుంబం



సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదు..ప్రజలకు సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చాం

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తాం

నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తా.. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



### పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు

# పండుగ వాతావరణంలో నిర్వహించాలి..

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

పుట్టపర్తి మేజర్ న్యూస్: ఈనెల 14 నుండి 20 వరకు శ్రీ సత్య సాయి జిల్లాలో పండుగ వాతావరణంలో పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డ్వామా పిడి, డిపిఓ, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, ఎంపీడీఓలు, పంచాయతీ సెక్రటరీలు, ఏపీఓలు,పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరాశాఖల ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు నిర్వహణపై సమీక్షించారు. 14 నుండి 20 వరకు జిల్లాలో గ్రామ స్థాయిలో నిర్వహించే పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు సంబందిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని జిల్లా లో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ప్రతి పంచాయతీ పరిధి లో ఈ సంవత్సరములో

మిగతా 02



## శరన్నవరాత్రుల్లో భాగంగా అన్నదానం

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** శరన్నవరాత్రుల్లో భాగంగా తొమ్మిది రోజులు పాటు ప్రతిరోజు అన్నదానం నిర్వహిస్తూ ఔదార్యం చాటుకుంటున్న తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు నాగలిరాజు, హీరేహాళ్ మండల కేంద్రంలోని శివమ రం ఆలయ కమిటీ సభ్యుల్లో భాగంగా నాగలిరాజు నిరుపేద కుటుం బాలకు ప్రతిరోజు అన్నదానం ఏర్పాటు చేస్తూ దాతృత్వం చాటుకుం టున్నా రు. ఈ సందర్భంగా ప్రతిరోజు పదుల సంఖ్యల్లో భోజన సదుపాయం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీరుగూడా తిప్పేస్వామి, గంటా వెంకటేష్, కనికిరి వన్నూరు స్వామి, మీసేవ అజరుద్దీన్పాల్గొన్నారు.

## జీజీహెచ్ లో ఎన్నికలకు ఓటర్ల జాబితా విడుదల



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఏపీ ప్రభుత్వ నర్సెస్ అసోసియేషన్ ఉమ్మడి అనంతపురము జిల్లా సంఘ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాను జీజీహెచ్ లో ఎన్నికల అధికారి జి. చంద్ర శేఖర్ అక్టోబర్ 8 న విడుదల చేశారు. ఎన్నికల నిమిత్తం కోపరేటివ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ రిజిస్ట్రార్గా పనిచేస్తున్న జి.చంద్ర శేఖర్ ఎన్నికల అధికారిగా నియమితులయ్యారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారితో పాటు సభ్యుల కోసం ఎన్నికలు జరుగుతాయన్నారు. జాబి తాలో మొత్తం 248 ఓట్లు ఉన్నాయన్నారు. జాబితాలో అభ్యంతరాలుంటే 13లోగా తెలియజే యాలన్నారు. 14న ఓటర్ల తుది జాబితా ప్రకటిస్తామ న్నారు. 16న ఉదయం 10 నుంచి సాయంత్రం 4లోగా నామపత్రాలు స్వీకరిస్తామన్నారు. 17న పరిశీలిస్తామన్నారు. 18 వ తేదినా నామ పత్రల ఉపసంహరణ, 23న ఎన్నికలు నిర్వహించి, అదే రోజు ఫలితాలు వెల్లడిస్తామన్నారు.

## పండుగ వాతావరణంలో నిర్వహించాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

చేసే అభివృద్ధి పనులకు సంబంధి ంచి ఆ గ్రామంలో బోర్డు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా,పంచాయతీ రాజ్ శాఖల ద్వారా గ్రామస్థాయిలో వందకు వంద శాతం పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పంచాయతి సెక్రటరీలు ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులను పూర్తిచేయాలని, పంచాయతీ సెక్రటరీలు రెండు రోజులు ముందుగానే గ్రామ స్థాయిలో నిర్వహించే పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాల నిర్వహణకు సంబంధించి దండోరా వేయించాలన్నారు. భూమి పూజ చేసే వాటికి సంబంధించి పంచాయతీల్లో ప్రచారం చేయాలని, పంచాయతీ పరిధిలో చేసే అభివృద్ధి కార్యక్రమాలు, భూ పూజ వంటి కార్యక్రమాల పూర్తి వివరాలను ప్రజా ప్రతినిధులకు ముందుగానే తెలియజేయాలని పంచాయతీ సెక్రెటరీలకు సూచించారు. ఎస్సీ ఎస్టీ గ్రామాలలో సిసి రోడ్లు,శ్మశాన వాటికలకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. 436 గ్రామపంచాయతీలలో డ్వామా ఆధ్వర్యంలో 32 మండలాలలో 1152 పనులకు 78 కోట్ల రూపాయలు ఖర్చు చేయుచున్నామని, డిపిఓ ఆధ్వర్యంలో కొన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.గ్రామ పంచాయతీల వారీగా మంజూరైన పనుల జాబితాను మండలాలకు తెలియజేయ డం జరగాలని, మండలాల వారీగా భూమి పూజ కోసం పంచాయతీల వారీగా తేదీల వారీగా రోడ్ మ్యాప్ షెడ్యూల్ను సిద్ధం చేయాలన్నారు.

## అర్బన్ బ్యాంక్ దేవి శరన్నవరాత్రుల్లో దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం సుభాష్ రోడ్డు శ్రీకృష్ణదేవ రాయ భవన్ అర్బన్ బ్యాంక్ ప్రాంగణంలో దేవి శరన్నవ రాత్రుల మహెూత్సవాల్లో భాగంగా 8వ రోజు మంగళవారం అమ్మవారు దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఓం శాంతి శారద నేతృత్వంలో నవదుర్గల సన్నివేశాలు ఆకట్టుకున్నాయి. అర్బన్ బ్యాంక్ చైర్మన్ జేఎల్ మురళి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడం శుభ పరిణామమని ఓం శాంతి శారద అక్క పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు వెంకటాద్రి, గోల్డ్ భాష పాలకవర్గ సభ్యులు రోళ్ళ భాస్కర్, సుంకర రమేష్, చంద్రశేఖర్ కృష్ణ కుమార్ బావి గడ్డి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూలో ఘనంగా ఆయుధ పూజ...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం జోహార్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో గురువారం ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అథితిగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య హాజరై దుర్గామాత పూజను నిర్వహించారు. అనంతరం ఉపకులపతి ముందుగా అందరికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆ దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఒక్కరికి మంచి కలగాలని, మంచి ఆరోగ్య, అష్ట ఐశ్వర్యాలు కలగాలని తెలిపారు. ఈ సందర్బంగా ఆయన దుర్గామాత యొక్క ప్రాముఖ్యతను, ఆయుధ పూజ యొక్క ఆవశ్యకతను ఉపకులపతి తెలియజేశారు. మహిషాసురపై ఆమె సాధించిన విజయానికి ప్రతీకగా మనము విజయదశమి జరుపుకుంటామని తెలిపారు. అనంతరం ఉపకులపతి కార్యాలయంలో, రెక్టార్ కార్యాలయంలో, రిజిస్ట్రార్ కార్యాలయంలో, డిఏపి ఆఫీసులోను, ఐసిఎస్ ఆఫీసు, అకౌంట్ సెక్షన్, ఎస్టాబ్లిష్ మెంట్ సెక్షన్, ఎగ్జామ్ బ్రాంచు, జేఎన్టీయూఏ కళాశాల, వివిధ కార్యాలయాలలో జరుగు పూజా కార్యక్రమాలలో ఉపకులపతి, రిజిస్ట్రార్ తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యా పి.చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్యా ఎస్.వసుంధర, వివిధ విభాగాల హెచ్ఓడి లు, యూనివర్సిటీ ఉన్నతాధికారులు పాల్గొని పూజ కార్యక్రమాలు



చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య పి. ఆర్. భాను మూర్తి, ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, ఆచార్య జి. ప్రశాంతి, ఆచార్య ఆర్. కిరణ్మయి, ఆచార్య వైశాలి ఘోర్పడే,ఆచార్య పి. సుజాత, ఆచార్య సురేష్ బాబు, ఆచార్య బి. దుర్గా ప్రసాద్, ఆచార్య పద్మ సువర్ణ, ఆచార్య యస్.వి. సత్యనారాయణ, ఆచార్య ఎ.పి. శివ కుమార్, ఫైనాన్స్ ఆఫీసర్ ఎం. శిరాజుద్దీన్, ఏ ఆర్ లు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, ఆచార్య భువన విజయ, ఆచార్య కే. మాధవి, డాక్టర్ కళ్యాణి రాధ, డాక్టర్ బి. ఓం ప్రకాష్, భోధన, భోధనేతర సిబ్బంది ఔట్సోర్సింగ్ సిబ్బంది తెలిపారు.

## ఆర్డీవోను కలిసిన ఎస్సి, ఎస్టీ మానిటరింగ్ కమిటీ



**పామిడి : మేజర్ న్యూస్ :** గుంతకల్లు రెవెన్యూ డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గురువారం గుంతకల్లు ఆర్డీవో ఏ బీ విఎస్బి శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గుంతకల్లు రెవెన్యూ డివిజన్ పరిధిలో గల ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. తమ పరిధిలో ఉన్న ఎస్సీ, ఎస్టీపై దాడులు అరికట్టే దిశగా అట్రాసిటీ కేసులుకు త్వరగా న్యాయం చేయాలన్నారు. జరుగుతున్న దాడులు నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రెవెన్యూ పరిధిలో గల మండలాలలో ఎస్సీ, ఎస్టీ భూ సమస్యలును పరిష్కరించాలని, అంటరానితనం వివక్ష రూపుమాపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవి, సాకే గోవిందు, డాక్టర్ ఎస్ హరిప్రసాద్ యాదవ్, కావలి మల్లికార్జున, చంద్రయ్య, శేఖర్, బాబయ్య, నల్లప్ప, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ రాజేశ్వరి దేవతగా దర్శనమిచ్చిన దుర్గాదేవి

### నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తున్న రమాదేవి అమ్మ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం బజాజ్ తిప్పేస్వా మి ఇంటి దగ్గర వెలిసిన కనక దుర్గాదేవి దేవాలయంలో దసర నవరాత్రులలో భాగంగా 8వ రోజు రాజరాజేశ్వరి దేవి దర్శనమిచ్చిన అమ్మవారు ఈ సందర్భంగా అమ్మవారికి అత్యంత భక్తి శ్రద్ధలతో రమాదేవి అమ్మ ఉదయాన్నే వివిధ అభిషేకాలు నిర్వహించి రాజ రాజేశ్వరి దేవిగా ప్రత్యేకంగా పుష్పాలతో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాదాన్ని వినియోగించారు. వందలాది మంది భక్తాదులు అమ్మవారిని రాజరాజేశ్వరి దేవి అవతారంలో ప్రజలు దర్శించుకున్నారు. సాయంత్రం వచ్చిన భక్తాదులకు రమాదేవి అమ్మ అమ్మవారి చరిత్రను మహిమలను భక్తులకు వివరించారు.

## కూడేరు 2 విఆర్ఓగా ఎర్రమ్మ



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు 2 విఆర్ఓగా ఎర్రమ్మ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈమె కళ్యాణదుర్గం మున్సిపాలిటీ నుంచి బదిలీపై ఇక్కడికి రావడం జరిగింది. ఇక్కడ పనిచేస్తున్న విఆర్ఓ ఓబులేసు కళ్యాణ్ దుర్గంకు బదిలీపై వెళ్లారు.

## జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో నగరంలోని పాత ఊరుకు చెందిన జయ కృష్ణ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గమనించిన స్థానికులు అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కొనసాగుతున్న శరన్నవర రాత్రులు



**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలోని పలు ఆలయాలలో దేవి శరన్నవరాత్రుల వేడుకలు కొనసాగుతున్నాయి. స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో గురువారం మహిషాసుర మర్దనిగా, భోగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు దుర్గాదేవిగా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రులను పురస్కరించుకొని భక్తులు కుంకుమార్చన, స్తోత్ర పారాయణం గావించారు. భక్తులకు తీర్థ, ప్రసా దాలు పంచిపెట్టారు.

## జాతికి సంబంధం లేని వాళ్లకు ప్రచారం చేసి చెడ్డపేరు తెచ్చుకోవద్దు

### జయప్రకాష్కు సీనియర్ దళిత నాయకులు బీసీఆర్ దాస్ సూచన



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** దళిత జాతికి సంబంధం లేని వాళ్లకు ప్రచారం చేసి... చెడ్డపేరు తెచ్చుకోవద్దని ఎమ్మార్పీఎస్ నాయకులు జయప్రకాష్కు సీనియర్ దళిత నాయకులు బీసీఆర్ దాస్ తెలియజేశారు. గురువారం బీసీఆర్ దాస్ మాట్లాడుతూ జాతి లక్ష్యం కోసం ఎన్డీయే కూటమి రాజకీయ పార్టీల కంటే ఎక్కువ కష్టపడి ప్రచారం నిర్వహించి మాదిగల గెలుపే ఎన్డీయే గెలుపు గా పని చేసి ముగించామని,. తర్వాత దానిని కొంత మంది రాజకీయ నాయకులు పార్టీలు మారుకుంటూ ఏ పార్టీ అధికారం లోకి వస్తే ఆ పార్టీ ల పంచన చేరే వారు చాలా ఎక్కువగా ఉంటారని, అలాంటి వారి పట్ల మనం జాగ్రత్తగా ఉండాలని జయప్రకాష్కు దాస్ తెలియజేశారు. రాజకీయ నాయకులు వాళ్ళు చేసే పనులు మంచివా చెడ్డవా అనేది వాళ్ళే లబ్ధి పొందుతుంటారు , వాళ్ళే చెడ్డ పేరు తెచ్చుకుంటారని, వాళ్ళతో మనకేం పని, మన పని మన వాళ్ళ కోసం మన జాతి కోసం నిరంతరము పని చేసి, జాతిని ఉన్నత స్థానంలో నిలబెట్టడానికి కృషి చేయాలన్నారు. అంతే కాని దళిత జాతికి కానీ, ఎమ్మార్పీఎస్కు సంబంధం లేకుండా జాతి వాళ్లకు ప్రచారము చేసి, ఇప్పుడు మా పని మేము చూసుకుంటామని చెప్పితే, ఇది ఎమ్మార్పీఎస్ నాయకులం దరికి ఆపాదించినట్లు ఉంటుందని.. ఈ విషయాన్ని గమనించాలని జయప్రకాష్కు బీసీఆర్ దాస్ తెలియజేశారు.

## వైభవంగా శ్రీ దుర్గా మాత దేవికి ప్రత్యేక పూజలు

### అమ్మవారి కీర్తనలతో అలరించిన భజన బృందం వారు



**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణం 12వ వార్డు మోడల్ కాలనీలో వెలసిన దుర్గామాతకు , దేవీ నవరాత్రుల్లో భాగంగా ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలతో భజన బృందం వారు ఆ అమ్మవారి కీర్తనలతో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా 158 మంది మహిళలకు జాకెట్ పసుపు కుంకుమ అర్చనతో పాటు అందజేశారు. అమ్మవారి విగ్రహ యువ కమిటీ వారు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తి బృందం మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### ఆసుపత్రిలో కొనసాగుతున్న

# చోరీల పరంపర

**గోరంట్ల మండలానికి చెందిన వ్యక్తి సెల్ ఫోన్ చోరీ**

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

**అడ్డుకట్ట వేసేవారు లేరా..?**




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చోరీల పరంపర కొనసాగుతూనే ఉంది. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గోరంట్ల మండలంలోని చెట్ల మారంపల్లి గ్రామానికి చెందిన వేణుగోపాల్ తన భార్య లక్ష్మీదేవి ప్రసవం కోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని లేబర్ వార్డులో చేరింది. అయితే ఆమె గైనిక్ విభాగంలో చికిత్సలో ఉండగా ఆమె భర్త వేణుగోపాల్ లేబర్ వార్డు సమీపంలో ఉన్న రాంపు వద్ద బుధవారం రాత్రి పడుకున్నాడు. అయితే అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు అతనికి సంబంధించిన సాంసంగ్ గెలాక్సీ ఏ 32 రూ 30 వేల విలువ చేసే సెల్ ఫోన్ ను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దొంగతనాల పరంపరకు అడ్డుకట్ట వేసే వారే కరువయ్యారంటూ బాధితులు లబోదిబోమంటూ తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దొంగతనాలకు వదువ లేకుండా మారిందని కనీసం వాటిని కట్టడి చేయాల్సిన సెక్యూరిటీ సిబ్బంది ఆ దిశగా అడుగులు వెయ్యడం లేదంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి. దొంగతనాల వ్యవహారం రోజువారి తంతుగా మారినప్పటికీ అధికారులు దొంగతనాలను నివారించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉన్నప్పటికీ వాటిని కట్టడి చేయాల్సిన అధికారులు సంబంధిత సెక్యూరిటీ సిబ్బంది కేవలం చోద్యం చూస్తూ పేదల వస్తువులకు కనీస భద్రత కూడా కల్పించలేని దుర్భరమైన పరిస్థితి నెలకొందని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసిపత్రిలో దొంగతనాల వ్యవహారం రోజు రోజుకు మితిమీరిపతున్నప్పటికీ వాటిని పూర్తిగా నివారించేందుకు అధికార యంత్రాంగం కనీస చర్యలు చేపట్టడం లేదంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు. రోజువారీగా ద్విచక్ర వాహనాలు విలువైన వస్తువులు ఆసుపత్రికి సంబంధించిన వస్తు సామాగ్రి కూడా దొంగతనాల బారిన పడుతున్న అధికారులు మాత్రం వాటిని కట్టడి చేయడంలో తీవ్రంగా విఫలమయ్యారంటూ విమర్శిస్తున్నారు.

### మొదలైన దుర్గాదేవి విగ్రహ,

## గోపుర కలశ ప్రతిష్టాపన



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బెలుగుప్ప తాండ గ్రామంలో గురువారం మొదలైన శ్రీదుర్గాదేవి ప్రతిష్ట కార్యక్రమాలు స్వస్తి శ్రీ శాలివాహన శక సంవత్సరం 1946 శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం అశ్వియుజ మాసం శుక్ల సప్తమి గురువారం ఉదయం బెలుగుప్ప తాండలో దుర్గాదేవి భక్తులు, గ్రామ ఉద్యోగ సంఘం సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తుల నడుమ పురవీధుల గుండా మహిళలు, పురుషులు గిరిజన నృత్యాలు చేసుకుంటూ పూలతో ప్రత్యేకంగా అలంకరించిన ప్రత్యేక వాహనంలో దేవత మూర్తి అమ్మవారి విగ్రహంను ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు, అనంతరం అమ్మవారికి శయ్యాధివాసం జరుపబడునది, వేద పండితుల చేతసాయంత్రం 4:30 నుండి గణపతి, నవగ్రహ, దుర్గ వాస్తు హెూమం, చండీ రుద్ర హెూమం, వేద స్వస్తి నిర్వహించి అనంతరం మహా మంగళహారతి అమ్మవారికి ఇవ్వడం జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దుర్గాదేవి పూజా కార్యక్రమంలు తిలకించారు. ఈ కార్యక్రమాలన్ని దుర్గాదేవి భక్తులు, గ్రామ ఉద్యోగ సంఘం సభ్యులు మరియు దేవాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాలు నిర్వహించారు.

### ఉపాధి హామీ పనులపై

## కూలీలకు అవగాహన సదస్సులు



**కూడేరు, మేజర్ న్యూస్ :** గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపడుతున్న పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని కూడేరు ఎంపీడీవో కుల్లాయి స్వామి,పంచాయితీ కార్యదర్శులతో చోళ సముద్రం,కొర్రకోడు గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. గురువారం రోజున కూడేరు మండలంలోని చోళ సముద్రం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపిడిఓ కుల్లాయి స్వామి పనులను పరిశీలించారు. అనంతరం సచివాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చాలా తక్కువగా కూలీలు హాజరు అవుతున్నారని ఇప్పటినుంచి కూలీలను ఉపాధి హామీ పనులకు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యేలా చూడాలి అన్నారు. అదేవిధంగా ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు అన్ని గ్రామ పంచాయతీలలో కొత్త పనులకు పల్లె పండుగ జరుపుకోవాలని కోరడమైనది. వాతావరణ పరిస్థితుల దృశ్య పని స్థలాల్లో కూలీలకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచిస్తూ ఉపాధి హామీ పనులకు కూలీలను వచ్చేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతి పనిని క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుల్లాయి స్వామి, ఏపీవో తులసి ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ సుగుణ, లక్ష్మీనారాయణ, బి ఎఫ్ టి జనార్ధన్, ప్లాంటేషన్ సూపర్వైజర్ దాదా కలందర్, సర్పంచులు, గ్రామ నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఆయా పంచాయతీల కార్యదర్శి పాల్గొన్నారు.

### యాడికిలో ప్రపంచ మానసిక

## ఆరోగ్య దినోత్సవం



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం ప్రభుత్వ వైద్యశాల ఆవరణ యందు గురువారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని వైద్యులు విశ్వనాథ్ రెడ్డి జిల్లా మానసిక వైద్య నిపుణులు వైద్య సిబ్బందికి మానసిక సమస్యలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఒత్తిడిని జయించడం అనే నినాదంతో మానసిక ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, ప్రపంచవ్యాప్తంగా 60% జనాభాలో వృత్తిపరంగా జీవనం సాగిస్తున్నారని, వీరిలో 37% మంది ఏదో ఒక దశలో వృత్తిపరమైన ఒత్తిడి గురి అవుతున్నారని ఆయన అన్నారు. మానసిక ఒత్తిడిని ఎలా జయించాలి అనే పద్ధతులను తెలుపుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మానసిక ఒత్తిడి గురికాకుండా ప్రజలను చైతన్యవంతులను చేయవలసిందిగా ఆరోగ్య సిబ్బందికి వివరించారు. వైద్యశాల పరిధిలోని మానసిక రోగులకు కౌన్సిలింగ్, చికిత్సను అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, డాక్టర్ శ్రీరామ్ కుమార్, డాక్టర్ పరమేశ్వర్లు మరియు సిహెచ్ ఓ జుబెద, పిహెచ్ ఎన్ వెంకట లక్ష్మి, సూపర్వైజరరామ్ ప్రసాద్ గౌడ్, ఎంఎల్హెచ్పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో అన్నదానం



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం నగర శివారు లెనిన్ నగర్ లోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు. దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని ఆలయాన్ని, ఆలయ పరిసరాలను విద్యుత్ దీపాలతో నయన ఆనందకరంగా అలంకరించారు. గురువారం ఆలయంలోని మూలవిరాట్ పెద్దమ్మ తల్లికి అభిషేక పూజలు అలంకార సేవలు జరిగాయి. అనంతరం అమ్మవారికి రంగురంగుల గాజులతో అలంకరణలు, ఆకు పూజలు నిర్వహించారు. అమ్మవారి భక్తుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు అమ్మ వారి భక్తులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు జారిపడి వ్యక్తి మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని శ్రీశ్రీ నగర్‌లో ప్రమాదవశాత్తు పైనుంచి జారిపడి పెయింటర్ పవన్ కుమార్ మృతి చెందిన సంఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. ఇంటి పైకప్పు పై ఉన్న ఆరవేసిన బట్టలను తీసుకుని వచ్చేందుకు వెళ్ళగా ప్రమాదవశాత్తు పైనుంచి కింద పడడంతో ఒక్కసారిగా అతను అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజనం ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సర్వశక్తి సమన్వితే దుర్గాదేవి నమోస్తుతే

**శ్రీ దుర్గా దేవి అలంకరణలో ఉరగాద్రి చౌడేశ్వరి దేవి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దసరా శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా వివిధ ఆలయాల్లో అమ్మవారు మహా శక్తి రూపిని శ్రీ దుర్గా దేవి అలంకారంలో దర్శనమిచ్చి భక్తులను అనుగ్రహించారు. ఆశ్వీయుజ శుద్ధ అష్టమి గురువారం పట్టణంలో కొండ దిగువున వెలసిన ఊరగాద్రి చౌడేశ్వరి అమ్మవారు మహాశక్తి స్వరూపిణి దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ట్రష్టి, చైర్మన్ కొత్త శరత్ ఆదేశాల మేరకు వేకువ జామునుంచే ఆలయ అర్చకులు అమ్మవారి అంతరాలయంలో మహాశక్తి రూపంలో కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఉదయం నుంచి రాత్రి 9 గంటల సమయం వరకు మహిళలు అధికసంఖ్యలో పాల్గొని మహాశక్తి దుర్గాదేవి పూజల్లో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ కొత్త శరత్ పర్యవేక్షణలో ఆలయ నిర్వాహకులు భక్తులకు చక్ర పొంగలి, అన్న ప్రసాదాలు అందజేశారు. దుర్గముడు అనే రాక్షసుడిని సంహరించడానికి అమ్మవారు దుర్గగా అవతరించిందని పురాణాలు చెబుతున్నట్లు ఆలయ అర్చకులు భక్తులకు వివరించారు. పట్టణంలోని జగదీశ్వరి ఆలయంలో అమ్మవారు దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శన భాగ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వివిధ హెూమాలు నిర్వహించి భక్తాదులకు అన్నదాన సంతర్పణ గావించారు. అమ్మవారి దర్శనార్థం మహిళలు ఆలయాల్లో పెద్ద ఎత్తున పోటెత్తారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో ఉన్నబుదిగుమ్మ శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో శ్రీ దుర్గా దేవి అలంకారంలో దర్శనమిచ్చారు దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు పద్మావతి అమ్మవారకి తెల్లవారుజాము నుంచి అర్చకులు వాసుదేవ స్వామి దేవి మూర్తికి పట్టు వస్త్రాలు, సుగంధ పరిమాణాలతో అందంగా అలంకరించి శ్రీ దుర్గా దేవి రూపంలో కొలువు తీర్చారు. అనంతరం అమ్మవారికి విశిష్ట పూజలు శాస్త్రోప్తముగా జరిపారు. తదుపరి భక్తులకు అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకునే అవకాశం కల్పించారు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. బుధవారం పూజా కార్యక్రమాలు చేయించిన వారు వెంకటరమణ భార్య ఎర్రమ్మ (రామసాగ్రం)కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని సౌకర్యాలు కల్పించారు.

## మాజీ సీఎంను కలిసిన బొంబాయి రమేష్ నాయుడు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల వైకాపా కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు గురువారం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలిసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. యాడికి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడుతో పాటు కుమారులు కృష్ణ కళ్యాణ్ బాబు, ఉపేంద్ర నాయుడులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా యాడికి మండలంలోని రాజకీయ విశేషాల గురించి ఆరా తీసినట్లు సమాచారం.

## తాత ఆశయం నెరవేర్చిన

# బండారు శ్రావణి శ్రీ

▸▸ మొదటి పేజీ తరువాయి

తాత బండారు నారాయణస్వామికి నందమూరి తారక రామారావు మూడు దఫాలు ఎమ్మెల్యే టికెట్ కేటాయించిన అక్కడ టికెట్ వేరే వాళ్ళకి ఇవ్వాలని రామారావు కోరడంతో మూడు దఫాలు టికెట్ త్యాగం చేసిన ఘనత బండారు నారాయణస్వామి కే దక్కుతుందని తెలియజేశారు. ఇక నాన్న బండారు రవికుమార్ విషయానికి వస్తే







2014లో టిడిపి టికెట్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేటాయించడం జరిగిందని అయితే నాన్న ది ఓరియింటల్ ఇండియన్ ఇన్స్యూరెన్స్ కంపెనీలో ఉద్యోగం రీత్యా ఉద్యోగానికి రాజీనామా చేసిన సరైన సమయంలో ఉద్యోగ విరమణ అమోదపత్రం రాకపోవడం మరింత ఆలస్యమైతే పార్టీకి ఇబ్బంది అవుతుందని అప్పుడు కూడా ఎమ్మెల్యే టికెట్ త్యాగం చేయడం జరిగిందని తెలియజేశారు. పార్టీ అధిష్టానం తనకు రెండవ సారి 2024 ఎన్నికలలో తనకు టికెట్ కేటాయించడం జరిగిందని తెలియజేశారు. శింగనమల నియోజకవర్గం ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు కష్టపడి ఓటు వేయడంతో తాను ఎమ్మెల్యేగా గెలుపొందడం సంతోషకరమని తెలియజేశారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,టిడిపి జాతీయ కార్యదర్శి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో శింగనమల నియోజక వర్గం అభివృద్ధికి తాను పాటుపడతానని తెలియజేశారు. ముఖ్యంగా యువత కోసం ఏదైనా పరిశ్రమ తీసుకురావడానికి కృషి చేస్తానని తెలియజేశారు.నియోజకవర్గాన్ని హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని తెలియజేశారు. తాము రాజకీయాలలోకి డబ్బు సంపాదన కోసం రాలేదని డబ్బు సంపాదన కావాలనుకుంటే తమ కుటుంబం తాము గతంలో చేసుకుంటున్న వ్యాపారాలలో ముందు ఉన్న వ్యాపారాలలోనే కొనసాగే వారమని వాటిలోనే డబ్బులు సంపాదించే వారమని తెలియజేశారు. అయితే శింగనమల నియోజకవర్గ ప్రజలకు తాము సేవ చేయడానికి 2010లోనే బండారు నారాయణస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి శింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు కొనసాగించామని తెలియజేశారు. ఎంతోమంది నిరుపేదల కుటుంబాలకు వివాహాలు చేయించడం జరిగిందన్నారు.ఎన్నో పురాతన దేవాలయాల అభివృద్ధికి ట్రస్టు ద్వారా విరాళాలు అందించామన్నారు.నూతన దేవాలయాల నిర్మాణాలకు డబ్బులు విరాళం అందించామన్నారు.

సాగునీటి సమస్య తీరితే నియోజకవర్గంలో ఎన్నో వేల ఎకరాలలో పంటలు సాగు చేయడంతో పాటు రైతులు అభివృద్ధి బాటలో ముందుకు వెళతారని తెలియజేశారు. శింగనమల నియోజకవర్గం పుణ్యక్షేత్రాలకు ప్రసిద్ధిగా ఉందని తెలిపారు..శింగనమల నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించడంతో పాటు ప్రభుత్వ నిధులు కూడా తీసుకువస్తానని తెలియజేశారు.

టిడిపి కార్యకర్తల కోసం తన ప్రాణాలైనా అర్పిస్తానని అదే విధంగా శింగనమల నియోజకవర్గ అభివృద్ధికి ఆటంక కలిగించే వారు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తెలియజేశారు. ఇప్పటికే శింగనమల నియోజకవర్గం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, టిడిపి జాతీయ కార్యదర్శి మంత్రి నారా లోకేష్ కు విన్నవించినట్లు తెలియజేశారు.నియోజవర్గ అభివృద్ధితోపాటు శింగనమల నియోజకవర్గంలోని ఏసీ, ఎస్టీ,బీసీ, ఓసీ,మైనార్టీ సామాజిక వర్గాలను కూడా అభివృద్ధిలో ముందుకు తీసుకువెళతానని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు.





# భో " అనకొండ!!



**9/1,8/1,8/2 లో పాపంపేట పొలంలో ఒక ఎకరా ప్లాన్ లో ఒక రోడ్డు చూపి... మళ్లీ ప్లాన్ మార్చి రోడ్డు సద్ది అమ్మేసిన స్థలం**

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎన్‌డిపి సూర్య అనేది ఒక నెట్వర్క్. ఇందులో ఒక జిల్లాకు నూరు మందికి పైగా, మొత్తం దాదాపు 500 మంది సిబ్బంది మా ఆర్ఎం కంట్రోల్ లో ఉంటారన్న విషయం మొదట తెలుసుకో. నీలాగా తప్పుడు పనులు చేసి డబ్బు సంపాదించాలనుకునే వ్యక్తులం కాదు మేము.. ఒక అక్షర శక్తులం. పనినే దైవంగా ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఈ వృత్తిని ఎంచుకున్నాము. డబ్బే కావాలనుకుంటే సాహసోపేతమైన ఇలాంటి కథనాలు ఎందుకు రాస్తాము పక్కా ఆధారాలతో డైరెక్టుగా నీతోనే డీల్ చేసుకోలేమా?. నీ భో 'మోసాలు ఆ సర్కిల్ ఇన్స్పెక్టర్, ఆ సర్వేయర్, ఆ సబ్ రిజిస్ట్రార్ సిబ్బంది సహకారంతో కుప్పలు కాదు.. తెప్పలు తెప్పలుగా అనంతపురం రూరల్‌లో ఉన్నాయి.

### ఇదిగో మరికొన్ని మందు మధు మోసాలు చిత్తగించండి పాఠకులారా అమాంతం..!!

స్థానికంగా లేని, ఎక్కడో ఉన్న వారి విలువైన భూములు ఎలా కాజేయాలి? రిజిస్ట్రార్ కార్యాలయంలో డబల్ రిజిస్ట్రేషన్ ఎలా చేయించాలి? ఎవరైనా భూయాజమానులు ప్రశ్నించినా ప్రతిఘటించినా వారిని కొందరు పోలీసు అధికారులు సిబ్బందితో ఎలా కట్టడి చేయాలి ? వెంచర్లలో మిగులు భూములు ఎలా కాజేయాలి? వెంచర్ల లోని ప్లాన్లు మార్చి.. మార్చి 40 అడుగుల 30 అడుగుల రోడ్లను 20 అడుగులుగా తగ్గించి రూ. కోట్లు ఏ విధంగా సంపాదించాలి? కొన్నిచోట్ల వెంచర్లలో ఫ్లాట్ యజమానులు తిరగబడి చెప్పులతో కొడితే ఏ విధంగా భరించాలి? వారసత్వం లేని ఆస్తిపరులను గుర్తించి వారి తదనంతరం వారి విలువైన ఆస్తులను తన పేరు మీద ఎలా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి? విలువైన భూములను కారు చౌకగా కాజేయాలంటే ఆ స్థలంలో కళేబరాలను ఎలా పూడ్చాలి పూజలు ఎలా చేయాలన్నది ఈ మందు మధుకు.. అదే అదే అసలు మాయల్ నల్లబోలు మధుకు తెలిసినట్లుగా ఎవరికి తెలియదు అన్నది "మేజర్ న్యూస్"కు ఎందరో బాధితులు, ఆయా ప్రాంతాల్లోని రియల్ వ్యాపారులు బాహాటంగానే చెప్పేస్తారు.

### ఇక అసలు వివరాల్లోకి వెళితే ఇవన్నీ మధు "భో "మాయలే ..

సర్వే నంబర్ 25.. ఫ్లాట్ నెంబర్ 229. కక్కలపల్లి కాలనీ పంచాయతీ లో... నకిలీ గాళ్లను తెచ్చి దొంగ రిజిస్ట్రేషన్ చేయించాడు. వీడు వెనకుండి చేయించిన ఈ బాగోతం బట్టబయలై అసలు యజమాని బెంగళూరు ప్రభుత్వ వైద్యుడు ల్యాండ్ ను దొంగ డాక్యుమెంట్స్‌తో కాజేసిన వారిపై ఫిర్యాదు చేసి కటకటాల పాలు కూడా చేశాడు.. అయితే మన మందు మధు ఇందులో అసలు సూత్ర, పాత్రధారుడు ఎలా తప్పించారో లేక తప్పించుకున్నాడో అన్నది అప్పటి టూటౌన్ పోలీసులకే తెలియాలి. అప్పటి ఆ కేస్ తోడితే మనోడికి మళ్ళీ కటకటాలే!!.

### బళ్లారి రోడ్డు హైవే బిట్టు రూ. 1.50 కోట్లు విలువైన ఇంటి స్థలం హాంఫట్

దొంగ డాక్యుమెంట్ సృష్టించి నలబోలు మధు పేరు మీదే 2020లో డాక్యుమెంట్ నెంబర్ 3037/2020తీస్తే



**9/2లో తాజాగా పాపంపేట పొలం ఇతరులకు చెందిన తొమ్మిది సెంట్ల భూమిని విక్రయించిన స్థలం.**

తెలిసిపోతుంది. ఇక్కడ సెంటు రూ.30 లక్షలు అలాంటిది 5 సెంట్లు. ఆ రిజిస్టర్ చేసుకున్న డాక్యుమెంట్స్ చూస్తే ఎవరికైనా కళ్ళు బైర్లు కమ్మాల్సిందే. రిజిస్ట్రేషన్ పత్రాల్లో ఆధార్ ఫోటో నో ఇమేజ్ అని చూపుతోంది. ఇదే కాదు యాజమాని పేరు కూడా తప్పుగా రెండు రకాలుగా నమోదైంది. ఇక్కడ సరళ ఆర్ఎస్ . సి ఆర్ సరళ దేవిగా ఎలా మారిందో. అసలు ఆమె స్థలానికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు ఎక్కడున్నాయి అన్నది జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందికి, ఇంకా ఆపై వాడికి తెలియాలి. ఇలా చెప్పుకుంటూ పోతే డబ్బు అక్రమంగా రూ.కోట్లు సంపాదించేసరికే నేను రాయల్ అని ఆజాద్ నగర్ కార్పొరేటర్ అంటూ ఫ్లాట్లు వ్యాపారం అంటూ పలువురిని ఓ రకమైన బెదిరింపు ధోరణితో ఇతని వ్యవహార శైలి తయారైంది. సమాజంలో గౌరవంగా ఉన్న పలువురి జీవితాలతో ఈ మందు మధు ఏ విధంగా ఆడుకుంటాడు అంటే ఆ సీఐ నేను ఏమి చెబితే అదే, నా తమ్ముడు రౌడీ షీటర్ నేను ఏం చెబితే అది చేస్తాడు. పోలీస్ విభాగంలోని సిబ్బందికి, రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని పలువురు సిబ్బందికి నెల నెలా ప్రత్యేకమైన జీతాలు ఇస్తున్నానని పలువురి వద్ద చెబుతూ



**బళ్లారి రోడ్డు హైవేలో రూ.1.50 కోట్లు విలువైన ఐదు సెంట్ల భూమి ఇతని పేరు మీద**

ఉండటం చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మానదు. అసలు ఇతని వెనకున్న ఆ సబ్ రిజిస్ట్రార్ ఎవరు?, ఆ సిబ్బంది ఎవరు, పోలీస్ శాఖలో ఇతనికి సహకరిస్తున్న వారు ఎవరు? అసలు ఇతను చెబితే చేసే ఆ రౌడీషీటర్లు ఎవరు అన్నది "మేజర్ న్యూస్" మరో కథనంలో పాఠకులకు వివరించే ప్రయత్నం చేస్తుంది.

### సర్వే నెంబర్ 1,196లో...

పాపంపేట పొలం సర్వేనెంబర్1లో 40-30 అడుగుల రోడ్లను 20 అడుగులు చేసి ఆ వెంచర్ లోని వెనకవైపు ఉన్న దాదాపు ఎకర భూమిని మింగేశాడు. అదేవిధంగా సర్వే నెంబర్ 196 రాచానపల్లి పొలంలో అక్కడ ఓ వెంచర్లో రోడ్లను సర్దే పనిచేయగా ప్లాట్లు కొనుగోలు చేసిన పలువురు యాజమానులు ఈ మందు మధుకు దేహశుద్ధి కూడా చేశారు.


Presentation Endorsement:
Presented in the Office of the Joint Sub-Registrar, Ananthapur (R.O) along with the Photographs & Thumb Impressions as required Under Section 32-A of Registration Act, 1908 and fee of Rs. 4120/- paid between the hours of 1 and 2 on the 11th day of MAR, 2020 by Sri K Venaktakrishna Rao
Execution admitted by (Details of all Executants/Claimants under Sec 32A):
N MADHUSUDHAN S/O. N SREENIVASULU
SARALA R S W/O. LATE C.J RAMESH CHANDRA
NO IMAGE FOUND
C.R Sarala Devi
Identified by Witness:
S SALEEM S/O MURTHUJA ANANTAPURAM
C DASTHAGIRI S/O VENKATA RAMUDU ANANTAPURAM

**ఇందులో ఆధార్ ఫోటో లేకుండా యజమాని పేరు రెండు రకాలుగా**

### వేణుగోపాల్ నగర్‌లో ఏకంగా ఒక ఇల్లు

యజమానులు, ఎవరూ వారసులు లేరని గుర్తించి ఎవరో ఒక అపరిచిత వృద్ధుడిని తీసుకొచ్చి అభం శుభం తెలియని వేరే వాళ్లకు అమ్మేశాడు. ఆ వృద్ధుడే ఆ ఇంటి యాజమాని అని చెప్పి. అదేవిధంగా సర్వే నెంబర్ 33/1,2లో పాండురంగయ్య లేఅవుట్లో ఒక మున్సిపల్ ఉద్యోగికి భయపెట్టి ప్లాట్ నెంబర్ 77 ఓ ఐదు సెంట్లు పాపంపేట పొలంలో తనపేర చేయించుకున్నాడని తెలిసింది. తాజాగా పాపంపేట పొలం 9/2లో 9 సెంట్లు అమ్మేసి రూ.కోట్లు సొమ్ము చేసుకున్నాడు. అది కూడా 1986లో డాక్యుమెంట్ క్రియేట్ చేసి నలబోలు మధు పేరు మీదే.

సర్వే నంబర్ 9/1,8/1,8/2 లో పాపంపేట పొలంలో ఒక ఎకరా అమ్మినారు. ప్లాన్ లో ఒక రోడ్డు చూపి... మళ్లీ ప్లాన్ మార్చి రోడ్డు సర్ది భూయాజమానులతో కలిసి అమ్మి సొమ్ము చేసుకున్నాడు ఫ్లాట్ యాజమానులకు అన్యాయం చేశారు.

# శ్రీ చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న కర్ణాటక ఎమ్మెల్యే క్రిష్టప్ప దంపతులు

## పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ ధర్మకర్త, కమిటీ సభ్యులు



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారిని కర్ణాటక ఎమ్మెల్యే క్రిష్టప్ప, కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తొలుత ఎమ్మెల్యే కిష్టప్పకు ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తం రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కిష్టప్ప దంపతులకు స్వాగతం పలికారు. అనంతరం మంగళ వాయిద్యాలు తో పాటు ,పూర్ణకుంభం తో ఎమ్మెల్యే దంపతులనుఆహ్వానించారు. అనంతరం చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు ఆలయంలో ఏర్పా టుచేసిన హెూమంలో పాల్గొని వేద మంత్రో త్సవాల మధ్య దాదా పు మూడు గంటల పాటు హెూమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రిష్టప్ప మాట్లాడుతూ మా ఇలువేల్పు దైవమైన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఏడాది విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తామ న్నారు. ఈ ఎడాది కూడా అమ్మ వారి ఆశీస్సులు కోసం కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శి దర్శించుకున్నామన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఎమ్మె ల్యే కిష్టప్ప పేర్కొన్నారు. అమ్మ వారి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అందరి సహకారంతో మున్ముందు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతా నన్నారు. అనంతరం ఎమ్మెల్యే కిష్టప్ప దంపతులకు ఆలయ ధర్మ కర్త పొట్టా పురుషోత్తం రెడ్డి, కమిటీ సభ్యులు దుస్సల కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యమణి గాయత్రి, ఎమ్మెల్యే మిత్ర బృందం మం జునాథ్, గోవిందరాజు, శంకరప్ప, జనార్ధన్, శ్రీనివాస్, వెంకటేష్, ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఉమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, రామీరెడ్డి, సర్పంచ్ షబ్బీర్, దొడ్డం మూర్తి,ఐ రాము, దొడ్డం అశోక్, మురళి స్వామి, సప్లయర్ రమేష్, జనార్ధన్, డాక్టర్ సమరం, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.25 లక్షల చెక్ అందజేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున 25 లక్షల చెక్కును పుట్టపర్తి ఎమ్మె ల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ కు చెక్ ను అందజేశారు. అమరావతిలోని సచివాలయంలో గురువారం మంత్రి నారా లోకేష్ ఛాంబర్ లో చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న వరద బాధితులను ఆదుకునేందుకు ఎంతో మానవత్వం చూపి ముందుకు వచ్చిన పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు, నియోజక వర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లకు ప్రభుత్వం తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఆపదలో ఉన్న విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు మంచి ఉద్దేశ్యంతో వారికి అన్ని విధాలుగా మేమున్నాం అంటూ వరద బాధితులకు ఆర్థికంగా సాయం అందించిన పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల మేలు ఎన్నటికీ మర్చిపోలేమన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు వరద బాధితులకు ఇది వరకే గన్నవరం ,మైలవరం నియోజవర్గాల్లో ఉన్న వరద బాధితులకు సుమారు రూ. 50 లక్షలు విలువ చేసే ఆహార ధాన్యాలను బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు నియోజకవర్గాల్లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సహాయం అందించిన విషయాన్ని గుర్తు చేశారు.

# పుడావైస్ చైర్మన్‌గా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పుట్టపర్తి పట్టణాభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ గా జిల్లాజాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు పూర్తి అదనపు బాధ్యతతో ప్రభుత్వం నియమించి ంది. రాష్ట్రంలోని 14 పట్టణాభివృద్ధి సంస్థల్లో వైస్ చైర్మన్ల నియామకం బాధ్యతలను అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో పుడా డిప్యూటీ డైరెక్టర్ మల్లయ్య, ఏవో నర్సారెడ్డి,టిపిఎ రేవాపతి, ప్లానింగ్ సెక్రెటరీ అనిల్ కుమార్ తదితరులు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు వైస్ చైర్మన్ గా ఈ నిర్ణయం అమలు ఉంటుందని ప్రభుత్వ ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి.

# ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమలను మర్యాదపూర్వకంగా కలసిన ఆర్డీవో ఆనంద కుమార్.



**మడకశిర, మేజర్ న్యూస్:** పెనుగొండ నూతన ఆర్డిఓగా బాధ్యతలు చేపట్టిన ఆనంద్ కుమార్ గురువారం స్థానిక పట్టణంలోని ఆర్అండ్‌బి వసతి గృహంలో ఎమ్మెల్యే రాజు, మా జీ ఎమ్మెల్సీ గుండు మల ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన వారికి పుష్పగు చ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పెనుకొండ నూతన ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన ఆనంద్ కుమార్ కు వారు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ పేట వెంకటరమణ స్వామి ఆలయంలో అద్భుత ఘట్టం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం మెయిన్ బజార్ లోనీ పేట వెంకటరమణ స్వామి ఆలయం నందు గురువారం నాడు, అద్భుత సన్నివేశం చోటుచేసుకుంది. సనాతన ధర్మానికి ప్రత్యక్ష సాక్షాత్కారం శ్రీ దుర్గాష్టమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక బాల కృష్ణుని అలంకారం చూసేందుకు అన్నట్టుగా గోమాత ఆలయం యెదుట ప్రణమిల్లిన అపురూప దృశ్యం చూసి తిలకించిన పలువురు గోవిందా గోవింద అని నామస్మరణతో శ్రీ పేట వెంకటరమణ స్వామికి కృపకు పాత్రలయ్యారు.

# పిల్లలు పనిలో కాదు... బడిలో ఉండాల్సింది

## పిల్లలే రేపటి భావి భారత పౌరులు : జిల్లా ఎస్పీ వి.రత్న

## "ఆపరేషన్ స్వేచ్ఛ"తో 56 మంది మైనర్లకు విముక్తి.

**కదిరి, మేజర్ న్యూస్ :** పిల్లలు ఉండాల్సింది బడిలో అని బాల కార్మికులుగా కాదని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి. రత్న సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సిఐడి ఆదేశాలతో ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం కదిరిలో ఆపరేషన్ స్వేచ్ఛను పోలీసుల చేపట్టారు. జిల్లా ఎస్పీ వి.రత్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కరోనా సమయంలో చాలా మంది పిల్లలు వారి కుటుంబ సభ్యులను కోల్పోయారని ఆ పరిస్థితులు కారణంగా కూడా పిల్లలు వాళ్ల కార్మికులుగా మారి ఉండవచ్చు అన్నారు.నేటి తరం పిల్లలకు ప్రభుత్వం ఎన్జీవోస్ తరపున చదువుకో వడానికి అన్ని సౌకర్యాలు ఉన్నా యని వాటిని ఉపయోగించుకోవాలన్నారు.పిల్లలు రోడ్లపై తిరగడము వల్ల అనే అనేక చెడు అల వాట్లకు అలవాటు పడతారని వీటివల్ల జీవితాలు అందాకా రంగా మారుతాయన్నారు. పిల్లలకు ఇప్పు డు చదువుకోవడానికి అనేక సౌకర్యాలు ఉన్నాయన్నారు. తమకు ఇటువంటి సౌకర్యాలు లేవని ఎంతో కష్టపడి చదివి ఈ స్థాయికి చేరామ న్నారు. మంచి సమా జం ఉండాలంటే ఆరోగ్యకరమైన పిల్లలు, పౌరులు, ప్రజలు ఉండాలన్నారు. తల్లిదండ్రులు గుర్తించి పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని అందరూ సహకరిస్తే మంచి సమాజాన్ని ఎనిమిద్దామని ఎస్పీ కోరారు. ఈ సందర్భంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించబడాలని నినాదాలు చేశారు. ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమంతో 56 మంది బాల కార్మికు లకు విముక్తి కల్పిం చారు. పోలీసులతో పాటు లేబర్ ఆఫీసర్స్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సంయుక్తంగా కార్యక్రమాన్ని చేపట్టారు అనంతరం బాల కార్మికులకు అనంతరం ఎస్పి బాల కార్మికులకు దుస్తులు చెప్పులు అందించా రు. కార్యక్రమంలో కదిరి డిఎస్పి శివ నారాయణస్వామి, సిఐ డివి నారాయణ రెడ్డి, అప్ గ్రేడ్ సీఐ మోహన్,ఎస్బిఎస్ఐ ప్రదీప్ కుమార్ ఇతర ఎస్ఐలు సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు

**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్ వద్ద కర్నూలుకు నూతన బస్సు సర్వీసును గురువారం ఎమ్మెల్యే రాజు ప్రారంభించారు.అనంతరం ఆయన బస్సుకు పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే రాజు స్వయంగా బస్సును నడుపుతూ డిపో వరకు తీసుకెళ్లడం గమనార్హం.మడకశిర నుండి కర్నూలు కు నిత్యం అధిక సంఖ్యలో ప్రయానికులు రాకపోకలు సాగిస్తుండడంతో, ప్రయాణికుల సౌకర్యం నిమిత్తం నూతన బస్సు సర్వీసును ప్రారంభించామని డిపో మేనేజర్ రామ సుబ్బయ్య తెలిపారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల, డిపో మేనేజర్ నంద్యాల రామ సుబ్బయ్య, టిడిపి నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# సత్యసాయి సూచనతో విద్యా వాహిని ప్రాజెక్ట్ ఏర్పాటు చేసిన రతన్ టాటా



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ప్రముఖ దిగ్గజ వ్యాపారి రతన్ టాటా శ్రీ సత్య సాయి బాబా సూచనతో పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి విద్యావాహిని ప్రాజెక్టును ఏర్పాటు చేశారు. 2009 డిసెంబర్ మూడో తేదీ ప్రశాంతి నిలయంలో సత్య సాయిబాబాను దర్శించుకున్న రతన్ టాటా బాబా సూచన మేరకు దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులను ఆదుకోవాలని లక్ష్యంతో సత్యసాయిబాబా సూచన మేరకు విద్యావాహిని ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. శ్రీ సత్య సాయి విద్యా వాహిని ప్రాజెక్టు ద్వారా విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యం పెంచడానికి అవసరమైన ప్రాజెక్టు ఏర్పాటుకు రతన్ టాటా ముందుకు రావడంతో అనతి కాలంలోనే విద్యావాహిని ప్రాజెక్టు రూపు దిద్దుకుంది. శ్రీ సత్య సాయి విద్యావాహిని ప్రాజెక్టుకు రతన్ టాటా ఆర్థికంగా సహకారం అందించడంతో దేశంలో దాదాపు తొమ్మిది లక్షల విద్యార్థులు లబ్ధి పొందారు. సత్య సాయి బాబాతో ప్రత్యేక అనుబంధం ఏర్పరచుకున్న రతన్ టాటా మృతికి సత్యసాయి ట్రస్టు ప్రగాఢ సానుభూతి తెలిపింది.

# తక్కువ ప్రీమియం.. ఎక్కువ బోనస్

## తపాలా శాఖ ఉద్యోగులు ప్రచార కార్యక్రమం



**తనకల్లు, మేజర్ న్యూస్:** గ్రామీణ తపాలా బీమా శాఖ ఆధ్వర్యంలో తక్కువ ప్రీమియం చెల్లించి ఎక్కువ బోనస్ పొంద వచ్చని తపాల శాఖ ఉద్యోగులు గురువా రం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. టిసిడిపి కార్యక్రమం జాతీయ గ్రామీణ తపాల దినోత్సవం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న పోస్ట్మాస్టర్లు అసిస్టెంట్ పోస్ట్మాస్టర్లు, కదిరి సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామీణ తపాలా జీవిత బీమా.. చిన్న మొత్తల పొదుపు, ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం, 549కే 10 లక్షల బీమా పథకాలను వివరిస్తూ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తనకల్లు సబ్ పోస్ట్ మాస్టర్ పీఎం జ్యోతిష్ కుమార్, అనిత, నవీన్ కుమార్ మండలంలో పనిచే స్తున్న తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

# పల్లె పండుగను విజయవంతం చేయండి

**- ఎంపీడీవో ఎస్ సాయి మనోహర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పంచాయతీరాజ్ కమిషనర్ గ్రామీణ అభివృద్ధి గుంటూరు వారి ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ జాతీయ పథకం, 15వ ఆర్థిక సంఘం నిధుల, సాధారణ నిధుల కింద గ్రామసభలలో ఆమోదం పొందిన పనులను దసరా పండుగలుగా అనగా అక్టోబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు పనులకు భూమి పూజ ను పల్లె పండుగ సందర్భంగా ప్రారంభించడం జరుగుతుందని ఎంపీడీవో ఎస్. సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల పరిధిలోని 20 20 గ్రామ పంచాయతీలలో గొట్లూరు-1 లో ఉదయం 10 గంటలకు ఎంపీడీవో సాయి మనోహర్ మండల అధికారిగా, అదేవిధంగా ఈనెల 15వ తేదీన సీసీ కొత్తకోట ఉదయం 10 గంటలకు, పోతుల నాగేపల్లి లో మధ్యాహ్నం రెండు గంటలకు, చిగిచెర్ల లో 10 గంటలకు, చింతలపల్లి లో రెండు గంటలకు, ఉప్పు నేసిన పల్లి లో 10 గంటలకు, దర్శనమల 10 గంటలకు, వెంకట తిమ్మాపురం లో రెండు గంటలకు, ధర్మపురి (సి. బత్తలపల్లి) లో 10 గంటలకు, రావులచెరువు గ్రామ పంచాయతీ పదలో మధ్యాహ్నం రెండు గంటలకు, 16వ తేదీన ఏలకుంట్లలో 10 గంటలకు, నేలకోటలో మధ్యాహ్నం రెండు గంటలకు, నేలకోట తండాలో సాయంత్రం నాలుగు గంటలకు, కునూతురు లో ఉదయం 10 గంటలకు, పోతుకుంట లో మధ్యాహ్నం రెండు గంటలకు, మల్కాపురం ఉదయం 10 గంటలకు, మల్లా కాలువలో మధ్యాహ్నం రెండు గంటలకు, రేగాటిపల్లి లో ఉదయం పదిగంటలకు, తుమ్మల లో ఉదయం 10 గంటలకు, సుబ్బారావు పేట లో మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీలలో మండల అధికారి హోదాలో సాయి మనోహర్, వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్, రఘునందన్ రెడ్డి, గోపాల్ నాయక్ నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్, హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె పార్థసారథి హాజరు అవుతారని తెలిపారు. కావున ధర్మవరం మండల అధ్యక్షులు, జిల్లా ప్రాదేశిక సభ్యులు, మండల ప్రాదేశిక సభ్యులు, సర్పంచులు, వార్డు సభ్యులు, ఇతర నాయకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

# పేదలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ లక్ష్యం

**-అధ్యక్షులు జయసింహా, కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క లక్ష్యము అని క్లబ్బు అధ్యక్షులు జయసింహా, కార్యదర్శి నాగభూషణ,కోశాధికారి సుదర్శన్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాంస్కృతిక మండలి లో ఈ నెల 20వ తేదీన కంటి వైద్య శిబిరమునకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ శిబిరము పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) లో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడునని తెలిపారు. ఈ ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం రోటరీ క్లబ్, శంకరా కంటి ఆసుపత్రి-బెంగళూరు, జిల్లా అందత్వ నివారణ సంస్థ వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య చికిత్సలతో పాటు, శిబిరంలో కంటి ఆపరేషన్లకు ఎంపికైన వారికి ఉచిత ఆపరేషన్లు, ఉచిత రవాణా ఖర్చు, ఉచితంగా అద్దాలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. అంతేకాకుండా కంటి నిపుణుల సలహాలతో కళ్ళల్లో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. శిబిరమునకు వచ్చువారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా గుర్తింపు ఓటర్ కార్డులతో ఏదేని రెండు జిరాక్స్ కాపీలు, మూడు ఫోటోలు, ఫోన్ నెంబర్, తగిన చిరునామాతో రావాలని తెలిపారు. అదేవిధంగా కంటి పరీక్షలకు వచ్చువారు ఈ హెచ్.ఎస్ కార్డు గాని ఆరోగ్యశ్రీ కార్డు గాని అవసరం లేదని తెలిపారు.



తదుపరి బీపీ, షుగర్ ఎక్కువగా ఉన్నవారు, పరీక్షలు నిర్వహించుకొని, తగ్గించుకున్న తర్వాత రావాలని తెలిపారు. అంతేకాకుండా మా క్లబ్బు ఆధ్వర్యంలో కూడా నేత్రదానం చేయండి, అంధత్వాన్ని నివారించి, రెండు జీవితాలలో వెలుగు నింపాలని వారు పిలుపునిచ్చారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు పివి. రమణారెడ్డి (రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్), కీర్తిశేషులు అనసూయమ్మ ల జ్ఞాపకార్థం కుమారుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, సుష్మాలు వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ ఉచిత కంటి వైద్య శిబిరమును పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో గల పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని, కంటి వెలుగును తెప్పించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివయ్య, ప్రసన్నకుమార్, రత్నశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలకు 174 అప్లికేషన్లు

**-25 దుకాణాలకు 174 అప్లికేషన్లు**
**-ఎక్సైజ్ సీఐ చంద్రమణి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని మద్యం షాపులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రోహి బిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ చంద్రమణి తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 20 మద్యం దుకాణాలకు మొత్తం 174 అప్లికేషన్లు వచ్చినట్లు చెప్పారు. ఈ నెల 11వ తేదీ సాయంకాలం 7 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఇంకా ఆసక్తి కలవారు ఆన్లైన్లో అప్లై చేసుకోవచ్చు అన్నారు.

# మల్లాలమ్మ జ్యోతులు మోసిన భక్తులు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** విజయ దశమి పండుగ పురస్కరించుకుని శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని చిత్రావతి నది ఒడ్డును వెలసిన మల్లాలమ్మ దేవి ఆలయానికి గురువారం మేదర కులస్థులు జ్యోతులను మోశారు. మేళతాలతో పెద్దఎత్తున ఊరేగింపుగా జ్యోతుల మోస్తూ తీసుకెళ్లారు. పట్టణంలోని కదిరి రోడ్డులో ఉన్న పెట్రోల్ బంక్ నుంచి మహిళలు జ్యోతులు మేళ తాళాల నడుమ ఊరేగింపుగా ప్రదాన రహదారి బస్టాండు కూడలి మీదుగా మల్లాలమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారి విగ్రహానికి కూరగాయలతో ప్రత్యేక అలకరణం చేశారు. పట్టణంలోని పలువురు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



# పప్పుశనగ విత్తన పంపిణీ

**- టిడిపి నాయకులు**




**రొద్దం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఆదేశాల మేరకు మండలంలోని కొగిర గ్రామంలో అన్నదాత సుఖీభవ కేంద్రంలో గురువారం నల్లరేగడి భూమి ఉన్న రైతులకు పప్పుశనగ విత్తనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు మాధవ నాయుడు, టైలర్ ఆంజనేయులు, నీరు గంటి వీరాంజ నేయులు, మాజీ ఎంపీటీసీ చెన్నకేశవులు, డీలర్లు ఉమాశంకర్, సిద్దన్న, పెద్ద చిక్కల రెడ్డి, అన్నదాత సుఖీభవ కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి అవతారంలో ఎల్లమ్మ తల్లి

**-భక్తులకు అన్నదానం నిర్వహించిన పరిటాల కుటుంబం...**





**రామగిరి మేజర్ న్యూస్:** స్వస్థ శ్రీ క్రోధినామ సంవత్సరం దసరా నవరాత్రుల ఉత్సవాల భాగంగా మండలంలోని వెంకటాపురంలోని పరిటాల కుటుంబం ఇలవేల్పు దైవం ఎల్లమ్మ తల్లి దుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చింది. దేవి నవరాత్రుల సందర్భంగా ఎల్లమ్మ దేవాలయం విద్యుత్ దీపాలతో ప్రత్యేక అలంకరణతో, వివిధ రకాల పూలతో అమ్మవారిని అలంకరించారు. అమ్మవారికి ఆలయ అర్చకులు విశేష పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అలాగే దేవాలయం దగ్గర అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎల్ నారాయణ చౌదరి, రామ్మూర్తి నాయుడు, మండల కన్వీనర్ సుధాకర్ ,మాజీ ఎంపీపీ పరందామయాదవ్ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల పని భారం తగ్గించాలి

**-నల్ల బ్యాడ్జీలతో కార్మికుల నిరసన కార్యక్రమం**
**-స్పందించని డిపో మేనేజర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం డిపోలో పెంచిన పని భారాలకు నిరసనగా గత అయిదవ రోజులుగా నల్ల బ్యాడ్జ్ లతో నిరసన కార్యక్రమం తెలుపుతున్నప్పటికి డిపో మేనేజర్ మా న్యాయమైన సమస్య పరిస్కారనికి చొరవ చూపకుండా నిర్లక్షంగా వ్యవహారిస్తూ, చర్చల పేరిట యూనియన్ నాయకులను పిలిచి మేము గత నెల క్రితం ఉద్యోగుల సమస్యలపై పలు దపాలుగా ఇచ్చిన మెమోరాండాలపై సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించకుండా కేవలం మొక్కుబడిగా మాట్లాడి పంపించడం జరిగినది. కనుక మా సమస్యలు తీరి న్యాయం జరిగే వరకూ మా నిరసనలు ఉధృతం చేస్తామని ఈ సందర్భముగా డిపో మేనేజర్ ని హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగార్జున రెడ్డి, రామకృష్ణ, ముస్తఫా, మల్లికార్జున, బాబు, తిరుమలేశు, టీ ఎస్ మూర్తి, జి పి రెడ్డి, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మికులను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** నిబంధనలకు వ్యతిరేకంగా బాలకార్మికులను ప్రోత్సహిస్తే కఠిన చర్యలను తీసుకుంటామని సిఐ బోయ శేఖర్ హెచ్చరించారు. ఆయన పట్టణంలోని పలు షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపులలో పనిచేస్తున్న కొంతమంది బాలకార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా సిఐ శేఖర్ మాట్లాడుతూ చదువుకోవాల్సిన వయసులో మైనార్టీ వున్న బాలురను, బాలికలను షాపులలో పని కోసం నియమించుకుంటే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు షాపు యజమానులపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఎస్సై శ్రీనివాసులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్టు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బోయంపల్లి తాండాలో 14మంది పేకాటరాయుళ్లను పోలీసులు అరెస్టు చేశారు. సిఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు గ్రామ సమీపంలో కొంత మంది పేకాటాడుతున్నారన్న సమాచారంతో తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామని, ఈ దాడులలో 14మందిని పేకాటారాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి నుండి రూ.1,03,325ల నగదు 10మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

### గుట్టుగా పేదల బియ్యం

# దొడ్డిదారిన కర్ణాటకకు తరలింపు

## ఆదాయ వనరులుగా పేదల బియ్యం

### కొనేది రూ.17లు అమ్మేది రూ.35

**పుట్టగొడుగులుగా పుట్టుకొస్తున్న స్టోర్ బియ్యం కొనుగోలుదారులు**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** దారిద్ర దిగువ రేఖన ఉన్న ప్రజలందరికీ మూడు పూటల అన్నం తినాలని ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చౌక ధాన్యపు డిపోల ద్వారా బియ్యాన్ని పంపిణీ చేస్తుంది. పేదలకు ఇచ్చే బియ్యాన్ని కొందరు ఆదాయ వనరులుగా చేసుకొని గుట్టుగా పేదల నుండి రూ.15లు నుండి రూ.17ల వరకు కొనుగోలు చేసి కర్ణాటకలోని కాంట్రాక్టర్లకు రూ.34ల వరకు అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారం. కనేకల్లు పట్టణంలోని నలుగురు ఐదు మంది పేదల వద్ద నుండి బియ్యాన్ని కొనుగోలు చేసేందుకు ఒక్కరు ఐదు మందిని పెట్టుకుని ఇంటింటికి పోయి స్టోర్ బియ్యం అడిగి తీసుకొని ఒకచోట నిల్వ ఉంచి రాత్రి సమయాలలో అధికారులు ఊర్లో లేని సమయం చూసి గుట్టుగా ఆంధ్ర సరిహద్దులు దాటిస్తున్నారు రేషన్ దొంగలు కర్ణాటకలోని పెద్ద పెద్ద హోటల్లో 30 40 పెట్టి దోసెలు తింటున్నామంటే ఆంధ్ర నుండి తరలిస్తున్న స్టోర్ బియ్యమే కొందరు అధికారులకు ఈ తతంగమంతా తెలిసిన నిమ్మకు నీరెత్తినట్లు ఉంటునంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల వద్ద నుండి బ్రోకర్ల ద్వారా స్టోర్ బియ్యాన్ని సేకరించి ఒక గోడౌన్ లో నిల్వ ఉంచి కర్ణాటకకు నెలకు నాలుగు లారీలు తరలిస్తుంట్లు విశ్వసనీయ సమాచారం ఒక్కో లారీకి రెండు లక్షల వరకు అన్నీ ఫోను మిగులుతున్నట్లు తెలుస్తుంది. దాదాపు నెలకు 8 లక్షలు ఆదాయం వస్తుండడంతో కొందరు ఆదాయ వనరులుగా ఈ పేదల బియ్యమాన్ని ఎంచుకుంటున్నారు. వారి పోతే వీరు వీరు పోతే వారు అంటూ ఏ ప్రభుత్వము వచ్చిన ఎవరు అధికారంలో ఉన్న పేదల బియ్యం మాత్రం అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు ఈ పేదల బియ్యాన్ని కర్ణాటక అక్రమంగా తరలించేందుకు కొందరు అధికారులకు మామూలుగా ముడుతున్నాయని పబ్లిక్ గా విమర్శలు వెల్లి వెతుతున్నాయి. గతంలో రాయదుర్గం సీఐ వచ్చిన కొత్తలో స్టోర్ బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. అప్పటికి కొద్దిగా ఆగిన ఈ స్టోర్ బియ్యం దందా మెల్ల మెల్లగా పుంజుకుని మామూలుగా తయారైంది ఇప్పటికైనా అధికారులు ఈ స్టోర్ బియ్యం అక్రమ రవాణాపై నిగా పెట్టి పేదల బియ్యాన్ని అక్రమ రవాణా అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



### చౌడేశ్వరీ, విరుపాక్షేశ్వర గుడిలో

# మహాచండి యాగం

**హిందూపురం మేజర్ న్యూస్:** మున్సిపల్ పరిధిలోని స్థానిక కంసలిపేటలో వెలసిన చౌడేశ్వరీ అమ్మవారి గుడిలో శరన్నవరాత్రులను పురస్కరించుకొని బుధవారం దుర్గాష్టమి సందర్భంగా మహా చండీ హోమం దుర్గాదేవి పూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాంగ సంఘం సభ్యులు విరుపాక్షేశ్వర స్వామిని చౌడేశ్వరీ మాతను ప్రత్యేక అలంకరణతో పూజించారు. వేదపండితుల మంత్రోచ్చారనతో వేదమంత్రములు పఠించి మహాచండియాగం జరిపించి పూర్ణ హారతి సమర్పించారు. ఈ కార్యక్రమం వేద పండితులు మాట్లాడుతూ ఎంతో కమణీయం, భక్తి,ముక్తికి,అధ్యాత్మిక చింతనకు, భారతీయ సనాతన ధర్మాలు, సంస్కృతి సంప్రదాయాలు, మనుషులను అధ్యాత్మికం వైపు మళ్లిస్తాయి అని హితవు పలికారు. అనంతరం అమ్మవారికి మహామంగళ హారతి చేసి కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదములు, వాటితోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు సోమశేఖర్ ,కార్యదర్శి నంజుండప్ప, కోశాధికారి రాజశేఖర్, మునిరంగప్ప,వెంకాస్వామి దేవాంగ,రిటైర్డ్ సిరికల్చర్ ఆఫీసర్ శంకరప్ప, ప్రధాన అర్చకులు నవీన్ శర్మ, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పాము కాటుతో వ్యక్తి మృతి



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జోగన్న పేట పంచా యతీలో పాము కాటుతో ఓ వ్యక్తి మృతి చెందారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు మేరకు...రాట్నాలపల్లి లో నివాసం ఉండే విశ్వనాథ్ రెడ్డి(38) బొమ్మిరెడ్డి పల్లిలో వ్యవసాయ పనులు చేస్తుండగా పాము కాటుకు గురయ్యారు. గ్రామస్తుల సహకారంతో వైద్యం నిమిత్తం కదిరికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని, మృతిని కటుంబ సభ్యులు తెలిపారు. మృతు డికి భార్య కలదు. అంద రిని అప్యంగా పలకరిం చే విశ్వనాథ్ రెడ్డి ఆకస్మిక మృతి తో జోగన్న పేట పంచా యతీ లో విషాద ఛాయలు అలుముకు న్నాయి. వారి కుటుంబ సభ్యులు రోదన పలువురిని చలింప జేస్తుంది.

## మైనర్ బాలల హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఆదేశాలతో గురువారం జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు, మహిళా పోలీసులు, స్వచ్ఛంద సంస్థ సిబ్బంది ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. మోటార్ మెకానిక్ షాపులు, గుజరి షాపులు, కిరాణా షాపుల వద్దకు వెళ్లి 14 సంవత్సరముల లోపు బాలురు పనిచేయుట నేరమని సూచించారు. పుట్టపర్తి, ఆమడగూరు, కదిరి, మడకశిర పెనుగొండ జిల్లాలోని తదితర ప్రాంతాలలో పోలీస్ అధికారులు ఐసిడిఎస్ స్వచ్ఛంద సంస్థ సిబ్బందితో కలిసి వెళ్లి ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. మైనర్లను పనులు పెట్టుకొనుట వారి హక్కులకు భంగం కలిగించుట నేరమని తెలియజేయడంతో పాటు మైనర్లను ఎక్కడైనా పనిలో పెట్టుకున్నారని వారి కోసం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు షాపు యజమానులకు వివరిస్తూ, మైనర్లను పనిలో ఉంచుకోవడం నేరమని పోలీస్ అధికారులు, మహిళా పోలీసులు, ఐసిడిఎస్ సిబ్బంది సూచించారు.

## మండల సర్వసభ్య సమావేశం



**నల్లమాడ, మేజర్ న్యూస్:** ప్రతి మూ డు నెలలకు ఒక్క సారి నిర్వహించే మండల సర్వ సభ్య సమావేశం గురువారం ఎంపీడీవో కార్యాల ఆవరణంలో సమావేశ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ సునీత భాయి అధ్యక్షతన జరిగింది. వివిధ శాఖల అధికారులు పాల్గొని శాఖల వారిగా వివరించారు. ఇదిలా ఉండగా మం దల సర్వసభ్య సమావేశం నిర్వహణ గురించి చాలామందికి తెలియ చేయకపోవడం, అధికారుల బాధ్యతారహితంగా ఉదనిపలువురు విమర్శిస్తున్నారు.

## మహిషాసుర మర్దిని అలంకరణలు అమ్మవారు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రం లోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం లో ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగు తున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు మహిషాసుర మర్దిని దివ్యలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. మహిషాసుర మర్దిని అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శించుకుని పునీతులయ్యారు. అమ్మవారి ఉత్సవాలలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఉత్సవం మహిషాసుర మర్దిని అని ఆలయ అర్చకులు వివరించారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# మున్సిపల్ చైర్మన్ రాజీనామా చేయాలి.. కౌన్సిలర్ల డిమాండ్ ?

**కదిరిటౌన్, మేజర్ న్యూస్ :** కదిరి మున్సిపల్ చైర్ పర్సన్ నజీమున్నీసా గత నాలుగు సంవత్స రాలుగా పదవిలో కొనసాగుతున్నారని, ఈ నాలుగేళ్లుగా మున్సిపాలిటీలోని ఏ వార్డును కూడా అభివృద్ధి చేయలేదని, అలాగే అసెంబ్లీ ఎన్ని కల్లో ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయకపోగా ఓటమి కోసం పాటుపడ్డారని ఆరోపిస్తూ వెంటనే చైర్ పర్సన్ పదవికి రాజీనామా చేయాలని వైసిపి కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం వచ్చాక కౌన్సిలర్లు, కార్యక ర్తలపై, దాడులు, దౌర్జన్యాలు అక్రమ కేసులు పెడుతున్న చైర్ పర్సన్ ఏ ఒక్కరిని కనీసం పలకరించలేదని వారు ఆరోపించారు. ఇప్పటికే ఆరు మంది కౌన్సిలర్లు పార్టీని వీడి టిడిపిలో చేరారని కనీసం వారిని ఆపే ప్రయత్నం కూడా ప్రిన్సిపల్ చైర్పర్సన్ చేయలేదని ఆరోపించారు. కనీసం ప్రతి నెల నిర్వహించే మున్సిపల్ కౌన్సిల్ సమావేశం సక్రమంగా నిర్వహించ లేని దుస్థితిలో ఉన్నారని ఇప్పటికైనా చైర్ పర్సన్ పదవికి రాజీనామా చేయాలని కౌన్సిలర్లు గిరిజమ్మ,, షేక్ గులాబ్జాన్, ఎస్ షాజనిఎన్సిసా, కృపాకర్ రెడ్డి, గంగాదేవి, బిబిజన్, శానవాజ్, రేష్మ , సల్మా, మహమ్మద్ హుస్సేన్, కిన్నెర కళ్యాణ్, ఇస్మాయిల్, కె.వి రజితమ్ములు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## మైనారిటి గురుకుల పాఠశాల నిర్వహణకు అద్దె భవనాల యజమానులు సంప్రదించండి

**-జిల్లా మైనారిటి సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము నగర శివారులోని 10 కిలోమీటర్లు లోపు సరైన వసతులు, భవనాలు కలిగిన యజమానులు జిల్లా మైనారిటి గురుకుల పాఠశాల నిర్వహణకు అద్దెకు ఇచ్చేందుకు ఆసక్తి ఉన్న వారు సంప్రదించాలని జిల్లా మైనారిటి సంక్షేమ అధికారి రామసుబ్బారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రస్తుతం మైనారిటి గురుకుల పాఠశాల గార్లదిన్నె మండల కేంద్రంలో ఉందని, అయితే అక్కడ సరైన భవనాలు, వసతులు లేవని,స్నానపు గదులు, వంట గదులు లేక విద్యార్థులు పడుతున్నారని తెలియజేశారు. అనంతపురము శివారులోని 24 గదులు కలిగిన, నీటి వసతి, చుట్ట ప్రహరిగోడ, ఆట స్థలము కలిగిన , 30 ,000 చదరపు అడుగులు కలిగిన భవనాల యాజమానులు జిల్లా మైనారిటి సంక్షేమ శాఖ కార్యాలయంలో లేదా సెల్ ఫోన్ నెం. 872625062, 9441570800కు సంప్రదించాలని తెలియజేశారు. భవన యాజమానికి తప్పనిసరిగా నమోదిత పత్రం నకలు ఉండాలని, బిల్డింగ్ పన్ను రసీదు కలిగి ఉండాలన్నారు. త్రాగునీరు బిల్లు లేదా బోరు గాని ఉండాలన్నారు. ఈ సౌకర్యాలున్న భవనాల యాజమనులు సంప్రదించాలని, భవనాల అద్దె ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉంటుందని ఆయన తెలియజేశారు.

## కెనరా బ్యాంక్ వారు ఖాతాదారులతో సమావేశం



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక మండల పరిధిలోని గుండుమల గ్రామంలో కెనరా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఖాతాదారుల సమావేశం గురువారం గుండుమల గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలోకెనరా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ, తమ బ్యాంకు ఖాతాదారులకు అందించే పథకాలను గురించి ఆయన వివరించారు. అదేవిధంగా రైతు లకు సంబంధించి వివిధ పథకాలపై ఆయన రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా రైతులకు కెనరా బ్యాంక్ అందించే ఇన్సూరెన్స్ , క్రాప్ లోన్స్ వంటి అంశాలపై రైతులకు ఆయన అవగాహన కల్పించారు. . ఈ ఈ కార్యక్రమం లో గుండుమల చంద్రప్ప, రంగనాథ్, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సంఘటనా స్థలాన్ని పరిశీలించిన నల్లమాడ సర్కిల్ ఇన్స్పెక్టర్



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మహమ్మదాబాద్ గ్రామ శివారులో సుబ్బయ్య నార వద్ద మామిడి తోటలో కాపలా ఉంటున్న మహిళ అనుమానస్పద స్థితిలో మృతి చెందారు. ఈమెది పెనుగొండ పట్టణానికి చెందిన రామలక్ష్మమ్మ అనే మహిళ మృతికి గల కారణాలను గురువారం నల్లమాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీత సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం అమడగూరు పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసి కేసుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే నిందితుని పట్టుకొని, నేరస్తుడికి శిక్ష పడేలా చూస్తామని సిఐ చెప్పారు. ఈ కార్య క్రమంలో నల్లమాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మైనర్ బాలికను పరామర్శించిన ఆర్డీవో సువర్ణ

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పుట్లవాండ్లపల్లి గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక పైగత పది రోజులు క్రితం అత్యాచారం పాల్ప డిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇందుకు స్పందించిన పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ పుట్ల వాండ్లపల్లి గ్రామానికి చేరుకుని మైనర్ బాలిక ను, కుటుంబాన్ని పరామ ర్శించి ధైర్యం చెప్పారు. బాలికతో మాట్లాడి ప్రభుత్వం బాలిక ఉన్నత చదు వులు కోసం కృషి చేస్తుందని ఆర్డీవో సువర్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామనాథ్ రెడ్డి, ఆర్ఐ ఈశ్వ రయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి, వీఆర్వో పవన్, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ వారోత్సవాలు జయప్రదంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం మేజర్ న్యూస్:** పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు అనంతపురం జిల్లాలో జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి., ఆదేశించారు. పంచాయితీ వారోత్సవాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో గురువారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 14 నుండి 20 తేది వరకు నిర్వహించే పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవం గ్రామాలలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలన్నింటిని పండుగ వాతావరణంలో ప్రారంభించాలని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలను నిర్వహించే విధంగా సాగాలన్నారు. గ్రామాలలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డులను విధిగా ఏర్పాటు చేయాలన్నారు. పంచాయితీలలో చేపట్టే పనులకు అధికారికంగా ఆమోదం లభించిందన్నారు. ఈ నేపథ్యంలో భూమి పూజ చేసే కార్యక్రమాల ఫోటోలను తప్పనిసరిగా పోర్టల్ లో నిక్షిప్తం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. జిల్లాలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం ద్వారా ఏ పనులు చేపట్టాలో గుర్తించాలని, మొక్కలు నాటే కార్యక్రమం, రోడ్డు తదితర పనులను చేపట్టే విధంగా చూడాలన్నారు. చేపట్టబోతున్న పనులను గతంలో చేపట్టలేదని ఏఈ, డిఈ, ఈఈ, ఇలా పై స్థాయి వరకు సర్టిఫై చేయాలని, పనుల జాబితాను గ్రౌండింగ్ చేసిన పనులన్నీ జియోట్యాగ్ చేయాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల స్థాయి ప్రత్యేక అధికారులు జిల్లాలో నిర్వహించే ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను పూర్తి స్థాయిలో ప్రజలకు అందే విధంగా, అభివృద్ధి చెందే విధంగా వేగవంతంగా, నాణ్యతతో, చిత్తశుద్ధితో ప్రతి ఒక్క జిల్లా, మండల, గ్రామ, అధికారులు అందరూ ఒకే వేగంతో పనిచేసి జిల్లా రాష్ట్రంలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి సలీమ్ భాష, డిపిఓ, తహసీల్దార్ లు, ఎంపీడీవోలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, పంచా యతీ సెక్రటరీ లు, ఏపిఓలు, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ, గ్రామీ ణ నీటి సరఫరా శాఖల ఈఈలు, డిఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# పని ప్రదేశంలో మానసిక ఆరోగ్యం బాగుండాలి

**-మానసిక ఆరోగ్యం తోనే సమాజాభివృద్ధి సాధ్యం**
**-అనంత జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జ శివ ప్రసాద్ యాదవ్**
**-అనంతపూర్ సైకియాట్రిక్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం**





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** అనంతపురం సైకియాట్రిక్ సొసైటీ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఇన్నర్ వీల్ క్లబ్, ఎన్ ఎస్ ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఐఎంఏ హాలులో విద్యార్థిని విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాన్ని, ర్యాలీని, ప్రతిజ్ఞను నిర్వహించి వివిధ కళాశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన 40 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రము, మొమెంటో, మెడల్స్ ను అతిథుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంత జిల్లా న్యాయ సేవ ప్రాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జ్ శివప్రసాద్ యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జడ్జ్ శివప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఇప్పుడు యువత మానవ సంబంధాల కంటే సెల్ ఫోన్ సంబంధాలకే ఎక్కువ విలువ ఇస్తున్నారని, మానవ సంబంధాలు క్షమించడంతో అది మానసిక ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపిస్తుందని, అందుకే మంచి కుటుంబం, మంచి మిత్రులు ను, మంచి గురువులను కలిగి ఉండి, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి, ప్రశాంతమైన జీవితం కోసం యోగ, ప్రాణాయామం, సానుకూల దృక్పథం వంటివి జీవితంలో అలవాటు చేసుకోవాలని తెలిపారు. ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ మాట్లాడుతూ మన పని చేసే ప్రదేశాలలో మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలంటే ఇతరులతో పనిని పంచుకుని కలిసిమెలిసి పని చేసుకునేలా, సత్ప్రవర్తన, చేయూత, ప్రేమ ,కరుణ ,దయ కలిగి ఉండాలని, సమస్యలు లేని జీవితం గాలిలేని ప్రదేశం ఉండదని, ప్రతి సమస్యను మన తోటి వారితో పంచుకుంటే ఆ సమస్యకు సమాధానం దొరుకుతుందని మనలో మనమే బాధపడుతూ కూర్చుంటే అది తీవ్ర డిప్రెషన్కు లోనయి మనోవేదన కలిగి మానసిక సమస్యలు కి దారి తీస్తాయని తెలిపారు. ప్రెసిడెంట్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి మానసిక సమస్యకు ఇప్పుడు యువత గురి అవుతున్నారని ప్రతి మానసిక సమస్యకు వైద్య పరిష్కారం ఉంది కావున మానసిక వైద్యుల దగ్గరకు వారిని తీసుకొని వెళ్లేలా ప్రజలలో అవగాహన తీసుకుని రావాలని తెలిపారు. ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ ఎం జయంతి మాట్లాడుతూ నిజమైన అందం హృదయంలో ఉంటుందని ముఖంలో కాదని, శాశ్వత ఆనందం కోసం ఏది ఆశించకుండా ఉండే మనస్తత్వాన్ని యువత కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ ప్రసూన, డాక్టర్ మనోరంజన్ రెడ్డి, డాక్టర్ సుప్రజా చౌదరి, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, బిసాతి భరత్, కురుబ జయ మారుతి, ఇన్నర్ వీల్ సభ్యులు శ్రీవల్లి వేదం, సవీరా నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి, లెక్చరర్లు హృతిక్,అనుష, రమ్య,సుజాత, చిన్ని,నాగ మోహన్,బాల రాజు, వైద్య విద్యార్థులు, సవీరా నర్సింగ్ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నేకొత్తపల్లి,

పండుగ పూట

# ప్రజలకు రేషన్ కష్టాలు

**-కార్డుదారులకు అందని కందిబ్యాళ్లు**
**-దుకాణాల్లో సరుకుల నిల్వ పట్టికలను ఏర్పాటు చేయని డీలర్లు**
**- పర్యవేక్షించని సంబంధిత అధికారులు**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండల ప్రజలకు దసరా పండుగపూట రేషన్ కష్టాలు తప్పడం లేదు. బహిరంగ మార్కెట్లో ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర సరుకులను కొనలేని పేద ప్రజలు ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సబ్సిడీతో అందించే నిత్యవసరుకుల పై ఆధారపడ్డారు. అయితే రేషన్ దుకాణాల ద్వారా సబ్సిడీ సరుకులు సక్రమంగా పేదలకు అందకపోవడంతో కనీసం పండుగ పూట కూడా కనీసం ఇంటిల్లిపాది తీపి వంటకాలను చేసుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా ప్రజలకు ఉచిత బియ్యం, కందిబ్యాళ్ళు, చక్కెరతో పాటు పలు నిత్యవసరుకుల పంపిణీ చేయాలని ఆదేశించింది. ఆమేరకు స్టాక్ పాయింట్ నుండి పౌరసరఫరాల శాఖ అధికారులు రేషన్ షాపులకు ప్రభుత్వం నిర్ణయించిన సరుకులను చేరవేసి... రేషన్‌కార్డు కలిగిన ప్రతి లబ్దిదారుడికి రేషన్ డీలర్ల ద్వారా సరఫరా చేయాల్సి ఉంటుంది. అయితే అనంతపురము రూరల్ మండలంలో రేషన్ దుకాణాల ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన నిత్యవసర సరుకులు సక్రమంగా అందడం లేదని, అరకొరగా సరుకులను రేషన్‌డీలర్లు పంపిణి చేసి.... అడిగితే స్టాక్ రాలేదని చెబుతున్నారని పలు కాలనీ ప్రజలు వాపోతున్నారు. అధికారుల దృష్టికి కూడా పలుమార్లు ఫిర్యాదులు అందాయి. అక్టోబర్ నెలకు సంబంధించిన కొందరు డీలర్లు కందిబ్యాళ్లను పంపిణి చేయలేదని ప్రజలు తెలియజేస్తున్నారు. రేషన్ దుకాణాల్లో కనీసం ఏ ఏ సరుకులు స్టాక్ ఉన్నాయి.... సరుకులు పంపిణి ఏ ఏ తేదీలల్లో ...ఏఏ సమయాల్లో వేస్తారో తెలిపే సూచికబోర్డులు ఏర్పాటు చేయలేదు. రేషన్ డీలర్లు సమయపాలన కూడా పాటించకపోవడంతో కార్డులు దుకాణం వద్దకు వెళ్లితే... ఇప్పుడు మేము వేయడం లేదు.... సాయంత్రం రండి.... పొద్దున రండి... తిప్పుకుంటున్నారని పలువురు కార్డుదారులు వాపోతున్నారు. మండల రెవిన్యూ,పౌరసరఫరాల శాఖ అధికారులు పర్యవేక్షణ లోపంతోనే మండల ప్రజలకు సబ్సిడి రేషన్ సరుకులు సక్రమంగా అందడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల తహశీల్దార్, పౌరసరఫరాల శాఖ అధికారులు నూతన డీలర్లతో వెంటనే సమావేశం నిర్వహించి రేషన్ పంపిణి సరైన అవగాహన కల్పించి, ప్రభుత్వం అందించే నిత్యవసర సరుకులను కచ్చితంగా ప్రతి రేషన్ కార్డుదారులందరికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అయితే అనంతపురము రూరల్ మండలానికి సంబంధించి అక్టోబర్ నెల రేషన్‌సరుకుల పంపిణి వివరాలను అడిగిదేందుకు మండల పౌరసరఫరాల శాఖ అధికారి బాషాకు ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న

# ఎమ్మెల్యే కందికుంట దంపతులు

**కదిరి, మేజర్ న్యూస్ :**
కలియుగ దైవం తిరుమల వెంకటే శ్వరస్వామిని గురువారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్ర సాద్, పందికుంట యశోదాదేవి దంపతులు దర్శిం చుకోవడం జరిగింది. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను భాగంగా స్వామివారి ఆలయం లో ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగానే ఎమ్మెల్యే ఉత్సవాల్లో భాగంగానే ఎమ్మెల్యే దంపతులు స్వామివా రిని దర్శించుకోవడం జరిగింది.



# ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలు తొలగింపు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ మండల వివిధ కార్యాలయాల సముదాయం సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో అక్రమంగా చేపడుతున్న రెండు ఇంటి పునాదుల నిర్మాణాలను తహశీల్దార్ జి. మారుతి ఆదేశాల మేరకు గురువారం మధ్యాహ్నం వి.ఆర్.ఎల బృందం జెసిబితో నేలమట్టం చేశారు. సర్వేనెంబర్ 271-2, 271-4లో 4.28ఎరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో రెండు ఎకరాలకు పైగా భూమిలో 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిర్ణయించి స్కెచ్ వేయించారు. అయితే లబ్దిదారులు అధిక సంఖ్యలో ఉండటంతో ఇతర ప్రాంతాల్లో భూమి సేకరణ చేపట్టడానికి ఆలస్యం కావడంతో పట్టాల పంపిణీ నిలిచిపోయింది. దీంతో ఈ రెండు ఎకరాల్లో కొంతమంది విలేకరులకు ఇంటి స్థలాలు కేటాయించారు. అనంతరం ఇదే స్థలంలో కొందరు నకిలీ పట్టాలు సృష్టించి ఇళ్లు కట్టుకోగా మరి కొందరు అమ్ముకున్నారు. సందట్లో సడియేమియా అన్న చందంగా ఎవరుపడితే వారు ప్రభుత్వ స్థలం ఆక్రమించుకోవడం ఇల్లుకట్టుకోవడం జరుగుతూనే ఉంది. ఈ తతంగం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ఇందులో భాగంగా నకిలీ పట్టాలతో ఇద్దరు రెండు రోజులుగా అక్రమ కట్టడాలు కడుతున్నారంటూ తహశీల్దారు ఫిర్యాదు చేశారు. దీంతో తహశీల్దార్ మారుతి దీనిపై తీవ్రంగా పరిగణించి ఉన్న ఫలంగా మండల వ్యాప్తంగా ఉన్న వి.ఆర్.ఎలను కార్యాలయానికి పిలిపించారు. తహశీల్దార్ సూచనల మేరకు జెసిబి సహాయంతో రెండు ఇళ్ల గునాదులను నేల మట్టం చేశారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ స్థలంలో రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును సైతం అక్రమణదారులు పెకలించడం విశేషం.

**అక్రమ నిర్మాణదారులకు నోటీసులు జారీ చేస్తాం - తహశీల్దారు :** మండల ప్రభుత్వ కార్యాలయాల సముదాయం సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాలను కూల్చేశామని తహశీల్దార్ మారుతి వెల్లడించారు. అదే విధంగా ఇప్పటికే కట్టేసిన అక్రమ నిర్మాణాలకు మూడు రోజుల్లోగా నోటీసులు అంటిస్తామని చెప్పారు. కొన్నికోర్టులో కేసులు ఉన్నాయని వివరించారు. ఇప్పటికే కట్టిన కట్టడాలకు సంబంధించిన వారి వద్ద ఉన్న ఇంటి పట్టాలు నకిలీవా, అసలు పట్టాలన్న విషయం క్షుణ్ణంగా రికార్డులు తనిఖీ చేస్తామని పేర్కొన్నారు. రికార్డుల మేరకు ప్రభుత్వ స్థలంలో చాలా తక్కువ ఇంటి పట్టాలు ఇచ్చారని, అధిక సంఖ్యలో ఇళ్ల నిర్మాణాలు కనిపిస్తున్నాయని తెలిపారు. రికార్డుల్లో లేని నిర్మాణాలను నోటీసులు ఇచ్చి కూల్చి వేస్తామని స్పష్టం చేశారు. విశ్రాంత జవానులకు ఇంటి స్థలాలు ఇవ్వడానికి ఏమి లేకుండా చేస్తున్నారని, విలువైన ప్రభుత్వ భూమిని కాపాడుకుంటామని వెల్లడించారు.

## ఇంటర్మీడియట్

# ఆర్‌జెడి రవి అక్రమాలపై విచారణ చేయాలి

**-రెగ్యులర్ ఆర్‌జెడి ని నియమించాలి**
**-పిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రాయలసీమ ప్రాంత రీజనల్ జాయింట్ డైరెక్టర్ గా పనిచేస్తున్న రవి అక్రమాలపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని, అలాగే రెగ్యులర్ ఆర్ జె డి నియమించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల పైగా కడప నగరం, పెళ్లి మర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ గా ఉంటున్న రవి జిల్లాలోని ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను శాసిస్తున్నారని అన్నారు. ప్రిన్సిపల్ గా ఉంటూ ఇన్చార్జి డి వి ఈ ఓ, ఆర్ ఇ ఓ, ఆర్ జె డి గా వివిధ ఉన్నత పదవుల్లో జిల్లా అధికారిగా విధులు నిర్వహిస్తూ అనేక అక్రమాలకు పాల్పడినట్లు ప్రచారం జరుగుతున్నదని తెలిపారు. ఈయన డివి ఈవో గా ఉన్నప్పుడు ఏయిడెడ్ కళాశాలలో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ విషయంలో అక్రమాలకు పాల్పడినట్లు, ఆర్ ఐ ఓ గా ఉన్నప్పుడు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో పర్మిషన్లు విషయంలో అక్రమాలకు పాల్పడినట్లు, ఇంటర్ మీడియట్ పబ్లిక్ పరీక్షల కేంద్రాలు కేటాయించడంలో, పరీక్షల పేపర్స్ రుద్దడంలో కూడా అవినీతి జరిగినట్లు, ఆర్ ఐ ఓ కార్యాలయం అభివృద్ధి పనులలో చేతివాటం ప్రదర్శించడం జరిగింది.ప్రస్తుతం ఆర్జెడిగా ఉన్న సమయంలో కూడా రాయలసీమ జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ అలాగే రెగ్యులర్ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ట్రాన్స్ఫర్ల విషయంలో లక్షల రూపాయలు వసూలు చేసినట్లు రాయలసీమ వ్యాప్తంగా చర్చ జరుగుతున్నదని పేర్కొన్నారు.గతంలో కడప ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అయన ప్రిన్సిపాల్ గా వున్న కళాశాల లో విద్యార్థినిని లైంగిక వేధింపులకు పాల్పడిన వారికి సపోర్టు చేసి కేసులో ఇరుక్కున్న విషయం తెలిసిందే అన్నారు. తమ యొక్క రాజకీయ పలుకుబడితో ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను శాసిస్తున్న ఆర్జెడి రవిఅవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని కోరారు. లేకపోతే రాయలసీమ వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తా తెలిపారు. అలాగే త్వరలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమీషనర్ మరియు విద్యాశాఖ మంత్రి కి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ యు పట్టణ అధ్యక్షులు నందకిషోర్ నాయకులు హరి, సురేష్, గిరీష్ పాల్గొన్నారు.

# ఉచిత బియ్యం పంపిణీ పొడిగింపు హర్షనీయం

**- బీజేపీ ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొనకొండ్ల రాజేష్**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** దేశంలో ప్రజలకు 2028 డిసెంబర్ వరకు ఉచిత బియ్యం పంపిణి చేయాలని కేంద్ర కేబినెట్ నిర్ణయం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని బీజేపీ ఉరవకొండ నియోజవర్గం ఇన్‌చార్జ్ కొనకొండ్ల రాజేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఆహార భద్రతలో భాగంగా ఉచితంగా బియ్యం/ఆహారధాన్యాలు అందించేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన తోపాటు సంబంధిత పథకాలను కేంద్రం పొడిగించిందని ఆయన అన్నారు. 2028 డిసెంబరు వరకు ఉచిత బియ్యం పంపిణీ పథకాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని, వీటి కోసం రూ. 17,082 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనున్నందని రాజేష్ తెలిపారు.రాబోయే పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకోవడంపై పేద, సామాన్య ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. పీఎంజీకేఏవైతోపాటు పలు కీలక నిర్ణయాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని, లోథాల్‌లో 'నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్' అభివృద్ధికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని రాజేష్ తెలిపారు.

# మద్యం షాపుల టెండర్లపై ఉన్న శ్రద్ధ సరుకుల ధరల తగ్గింపుపై లేదా ?

**-కూటమి ప్రభుత్వం పై మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మండిపాటు**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నూతన మద్యం టెండర్ల ద్వారా ఆదాయం పెంచుకోవడంపై ఉన్న శ్రద్ధ నిత్యవసర సరుకుల పెరుగుదలతో పేద, సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. గురువారం స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ఎక్కడ చూసిన అధికార పార్టీ నేతలే అన్ని మద్యం షాపుల దుకాణాల టెండర్లకు ఫీజులు కడుతూ, షాపులను దక్కించేనేందుకు విపరీతంగా పోటిపడుతున్నారన్నారు. ప్రభుత్వం మద్యం ధరలను దగ్గించి ఆదాయం పెంచుకోవాలని చూస్తుందోని,... నిత్యవసర సరుకులు కొనలేని స్థితిలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడంలో విఫలమైందన్నారు. ఓ వైపు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తామని చెబుతున్న క్షేత్రస్థాయిలో అధికార పార్టీ నాయకులు అడిగినంత కప్పం కట్టనిదే ఇసుక లోడులను పంపించడం లేదని ఆయన విమర్శించారు.

# అమాయక ప్రజలపై పెట్టిన రౌడీషీట్లను తొలగించాలి



**-జిల్లా ఎస్పీకి సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్ విజ్ఞప్తి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఎలాంటి నేర చరిత్ర లేని అమాయకులైన ప్రజల పైన గత ప్రభుత్వం పెట్టిన రౌడీషీట్లను తొలగించాలని జిల్లా ఎస్పీ జగదీష్‌ను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ కోరారు. గురువారం ఆయన ఏఐటీయూసీ నగర అధ్యక్షులు చిరంజీవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామితో కలసి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జగదీష్‌ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాలు అందచేసి వినతిపత్రం అందచేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో జిల్లాలో ఉన్న రౌడీ షీటర్ల ప్రవర్తన గురించి సమీక్ష చేయనున్నట్లు తెలిసిందన్నారు. గతంలో మంచినీటి కొళాయి దగ్గర చిన్న తగాదాలు జరిగి కేసులు వాటిపైనా కూడా రౌడీషీట్లు ఓపెన్ చేశారని,గత ప్రభుత్వంలో ప్రజా సమస్యల పైన ఆందోళనలు చేసినటువంటి నాయకుల పైన కార్యకర్తల పైన కూడా రౌడీషీట్లు పెట్టడం జరిగిందని ఎస్పీకి వివరించారు. రౌడీషీట్ల నమోదైన వ్యక్తులపై ఏమైనా క్రిమినల్ కేసులు ఉన్నాయా లేదా లేకపోయినా ఇతర కేసులు ఏమైనా ఉన్నాయా లేదా అన్నది విచారించి రౌడీషీట్లను తొలగించాలని ఆయన ఎస్పీని కోరారు.

# హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాప్తి, నివారణపై అవగాహన



**మడకశిర,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని ఎక్సైజ్ పోలీసు స్టేషన్ వద్ద మీకు తెలుసా అనే కార్యక్రమం లో భాగంగా హెచ్.ఐ.విఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు... ఈ కార్యక్రమములో భాగంగా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, ఎలా వ్యాపించదు, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై ఫోర్డ్ ప్రాజెక్ట్ మేనేజర్ అశ్వత్థ నారాయణ వివరించారు.ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత, చూపకూడదని ఆయన తెలిపారు.అదే విధంగా హెచ్ఐవి , క్షయ వ్యాధి సంబంధం గురించి ఆయన వివరించారు. హెచ్ఐవి ఎయిడ్స్ యాక్ట్ 2017,వ్యాధిగ్రస్తులు వాడాల్సిన మందులు మరియు ఎపిఎస్ ఏ సిఎస్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 వంటి అంశాలను ఆయన వివరించారు.. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ ప్రసాద్ రావు,ఎస్సై భాస్కర్ , ఫోర్డ్ ప్రాజెక్టు మేనేజర్ అశ్వత్థ నారాయణలి, ఓఆర్ డబ్లూ నాగేశ్వరి, లలిత , పియి లు ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు కష్టాల్లో ఉంటే చూస్తూ ఉండే ప్రభుత్వం కాదు ఇది

**-నిత్యవసరాల భారం ప్రజలపై పడకుండా చూస్తున్నాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి**

**-మార్కెట్ కన్నా తక్కువ ధరలతో వంట నూనెలు**

**-రైతు బజార్లో విక్రయ కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి, అధికారులు**

**-పామాయిల్ రూ.118, సన్ ఫ్లవర్ ఆయిల్ రూ.127లకే విక్రయాలు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ప్రజలు కష్టాల్లో ఉంటే చూస్తూ ఉండే ప్రభుత్వం తమది కాదని... అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ప్రస్తుతం నిత్యవసర ధరలు పెరుగుతున్న నేపథ్యంలో వంటనూనె ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా... రైతు బజార్ లో ప్రత్యేక విక్రయ కేంద్రాలను ప్రభుత్వమే ఏర్పాటు చేసింది. అనంతపురం రైతు బజార్ లో వంట నూనెల కొనుగోలు కేంద్రాన్ని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మతో పాటు ఇతర ఉన్నతాధికారులు ప్రారంభించారు. ప్రస్తుతం పామ్ ఆయిల్ మార్కెట్ లో 130 రూపాయలకు పైగా విక్రయిస్తుండగా... రైతు బజార్లో 118 రూపాయలకే అందుబాటులోకి తెచ్చారు. సన్ ఫ్లవర్ ఆయిల్ 140 రూపాయలకు పైగా ఉండగా... 127 రూపాయలకే విక్రయిస్తున్నారు. ఈ విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా నిత్యవసర ధరలు పెరుగుతున్న నేపథ్యంలో సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇందులో భాగంగా గత నెలలో సన్న బియ్యంతో పాటు కందిబేడలు మార్కెట్ ధర కన్నా తక్కువగా విక్రయించే విధంగా రైతు బజార్లో కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇప్పుడు వంటనూనెలు ధరలు పెరిగిన నేపథ్యంలో ఆయిల్ మిల్లర్లతో చర్చించి మార్కెట్ ధర కన్నా తక్కువ ఉండేలా విక్రయాలు చేపట్టినట్లు వివరించారు. గతంలో నిత్యవసరాలు ధరలు పెరిగితే.. ఏ రోజు ప్రభుత్వం పట్టించుకున్న పాపన్న పోలేదన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాత్రం ఎంతో బాధ్యతగా ప్రజలకు ఆ భారం పడకూడదన్న ఉద్దేశంతో ధరలు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 20 చోట్ల ఈ వంటనూనె కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# వ్యాపార దిగ్గజాన్నే కాదు.. మానవతావాదిని కోల్పోయాం

**-రతన్ టాటా మృతిపై ఎమ్మెల్యే దగ్గుపాటి దిగ్భ్రాంతి**

**-ఆయన మృతిపై కోట్ల మంది కన్నీరు పెట్టుకుంటున్నారు**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ప్రముఖ ఆటోమొబైల్ రంగ దిగ్గజం రతన్ టాటా మరణం వలన దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయినట్టైందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రతన్ టాటా మృతి పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిత్తశుద్ధి, నిజాయితీతో ప్రపంచంపై తన ముద్ర వేసుకున్నారన్నారు. పరిశ్రమల అభివృద్ధి, సమాజ సేవలో ఆయన భాగస్వామ్యం తరాలకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. టాటా మరణంతో ఇండస్ట్రీ ఐకాన్ కోల్పోయిందని, ఆయనలాగా ఇంకెవ్వరూ ఉండలేరన్నారు. వాణిజ్య రంగానికి రతన్ టాటా ఆదర్శమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కొనియాడారు. వ్యాపార రంగంలో కొన్ని దశాబ్ధాల పాటు ముకుటం లేని రాజులా వెలిగారన్నారు. కరోనా సమయంలో ఆయన చేసిన సేవా కార్యక్రమాల్ని ఎవరూ మరచిపోలేదన్నారు. దేశంలో ఎక్కడ ఏ విపత్తు జరిగినా టాటా సంస్థ తమ వంతుగా సాయం అందిస్తుందన్నారు. టాటా నిజమైన దేశభక్తుడని అన్నారు. రతన్ టాటా మృతిని తెలుసుకుని దేశంలో కోట్లాది మందిని కన్నీరు పెట్టేలా చేసిందంటే.. ఇంతకంటే ఒక వ్యక్తి సాధించే విజయం మరొకటి లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.

# లేపాక్షిలో వైభవంగా దసరా ఉత్సవాలు

**-అలరించిన బాల బాలికల సాంస్కృతిక నృత్యాలు**

**-ముఖ్య అతథిగా జిల్లా కలెక్టర్ టి.ఎన్. చేతన్**





**లేపాక్షి మేజర్ న్యూస్** లేపాక్షి ఆలయంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు గురువారం శ్రీ దుర్గా దేవి రాక్షసుడిని సంహరించే విధంగా దుర్గా మాత అవతారంలో అలంకరించారు.వేదమంత్రాలతో దుర్గాదేవి మూలవిరాట్ అమ్మవారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించి దుర్గాష్టమి సందర్భంగా రాక్షసుడిని సంహరించే విధంగా దుర్గాదేవి అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో గురువారం రాత్రి లేపాక్షి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ టి.ఎన్ .చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, శ్రీనివాసులు తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వల గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా దసరా ఉత్సవాల భాగంగా ఆశేష జన సందోహం నడుమ నిర్వహించిన సాంస్కృతి నృత్య కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా బాల బాలికలచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింప చేశాయి. ఈ కార్యక్రమంలో టిడిపి లేపాక్షి మండల కన్వీనర్ ఈ. జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్,టిడిపి సీనియర్ నాయకుడు సూర్య ప్రకాష్, అరుణ దేవాదాయ, పురావస్తు శాఖ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చీని తోట దగ్ధం

**-10 లక్షలు వరకు ఆస్తి నష్టం**



**గార్లదిన్నె మేజర్ న్యూస్** మండల పరిధిలోని పి కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు ప్రభాకర్ రెడ్డి చీని తోటకు గురువారం మధ్యాహ్నం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో 1050 చిన్ని చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. రైతు తెలిపిన వివరాలు ప్రకారం తన ఏడు ఎకరాల పొలంలో 9 సంవత్సరాల కిందట చీని చెట్టు నాటాన ని ప్రస్తుతం అవి పంట దశలో ఉన్నాయన్నారు. వీటికి నిప్పు పెట్టడంతో పంటకు వేసిన పైపులు డ్రిప్ వైరు నీటి ట్యాంకులు పూర్తిగా కాలిపోయాయని కన్నీరు మున్నీరు అయ్యారు. దీనితో పది లక్షల రూపాయలు నష్టం వాటిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాకు జీవనాధారం చీని తోట ని అది కాలిపోవడంతో బతుకు తెరువు లేకుండా పోయిందన్నారు. లక్ష రూపాయల అప్పు చేసి పంట సాగు చేశానని ప్రస్తుతం అప్పులు ఎలా తీర్చాలని ఎలాగైనా ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రతన్ నావల్ టాటా మరణం దేశానికి తీరనిలోటు.

**- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి.**



**మడకశిర, మేజర్ న్యూస్:** రతన్ నావల్ టాటా మరణం తీరని లోటని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి తెలిపారు . ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రతన్ టాటా మరణ వార్త విన్న భారత దేశం మూగబోయిందని,తన టాటా కంపనీ ద్వారా దేశ జిడిపి నీ పెంచడమే కాకుండా దేశం లో వేల ఉద్యోగాలు ఇచ్చి,యువతను ఆదుకున్న ఆయన లేకపోవడం చాలా బాధాకరం అని ఆయన తెలిపారు .దేశాభివృద్ధి పట్ల ఆయనకున్న తిరుగులేని నిబద్ధత ఆయనను ఆశ స్ఫూర్తికి చిరస్థాయిగా నిలిపిందన్నారు.అతను మిలియన్ల మందికి చిహ్నంగా చిరస్థాయిగా మిగిలి పోయారని ఆయన గుర్తుచేసారు. ఈ రోజు మనకు తెలిసిన భారతదేశాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించిన మరణంలేని మహాశక్తినన్నారు. ఆయన కుటుంబానికి, ఆత్మీయులకు, ఆయనను అభిమానించే అసంఖ్యాక వ్యక్తులకు నా హృదయపూర్వక సానుభూతి తెలియచేశారు..

# పట్టణాభివృద్ధికి కృషి చేస్తాం

**-టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్**



**పామిడి, మేజర్ న్యూస్** పట్టణాభివృద్ధికి కృషి చేస్తామని గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు గురువారం ఆయన నిత్య వసర సరుకులు అందజేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణంలో దాదాపు రూ. 3కోట్లతో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. అలాగే ప్రజలకు మెరు గైన సౌకర్యాలు కల్పించేందుకు తగిన ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ముఖ్యంగా అపరిశుభ్రత తొలగింపుపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రతన్ టాటా చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు. దేశాభివృద్ధికి, సామన్య ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం పీడీఓ తేజ్యోస్న, ఈఓ గోపాల్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్పీరా, టీడీపీ నాయకులు ఆర్ఆర్ రమేష్, నల్లబోతుల శ్రీనివాసులు, బొమ్మా మోహన్ కృష్ణ, శ్రీరాములు, సుంకప్ప, గోపాల్, రంగస్వామి, వడ్డే శివ మనవల ఆంజనేయులు . తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలను సంరక్షించండి



**పామిడి, మేజర్ న్యూస్** పట్టణంలో ని పెన్నానది ఒడ్డున గల స్మశాన వాటికలను సంరక్షిం చాలని టీడీపీ నాయకులు ఆర్ఆర్ రమేష్ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాల యంలో గురువారం తహసీల్దార్ శ్రీధరమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెన్నానది ఒడ్డున రెండు స్మశాన వాటి కలున్నాయన్నారు. అయితే ఆ స్మశాన వాటికలను పలువురు అన్యాక్రాంతమై కుచించుకు పోతున్నాయన్నారు. స్మశాన వాటిక స్థలానికి హద్దులు చూపితే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్వంత నిధులతో కంచె వేసి నీటి వసతి కోసం బోరు వేసి, ఒక గదిని నిర్మిస్తారని టీడీపీ నాయకులు ఆర్ఆర్ రమేష్ వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ, బీజేపీ యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, టీడీపీ మైనార్టీ నాయకులు వెల్డింగ్ బాబా, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పత్రికల జిల్లా కార్యవర్గం ఎన్నిక

**కదిరిటౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో గురువారం సత్యసాయి జిల్లా చిన్న పత్రిక ఎడిటర్, రిపోర్టర్ అసోసియే షన్ నూతన కార్యవ ర్గాన్ని ఎంపి చేశారు. జిల్లా అధ్యక్షులుగా టీ. వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా బి గంగరాజు, ఆంజనే యులు, ప్రధాన కార్యదర్శిగా శివప్ప, కార్యదర్శిగా చక్రపాణి, సహాయ దర్శులుగా కొప్పుల రామచంద్ర, బావ ఫక్రుద్దీన్, కోశాధికారి గా తాజుద్దీన్, గౌరవ సలహాదారుగా జయ రామిరెడ్డి ప్రభాకర్, నారాయణ, మహబూబ్ బాషా అని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. వారితోపాటు సభ్య లుగా నరసింహులు, గోవిందప్ప, ఇతరు లను ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు తెలిపారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలి... సిపిఐ



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** గత వైకాపా లనలో ఎటువంటి అభివృద్ధి లోక నిర్వీర్యమైన గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, జాతీయ ఉపాధి హామీ పథకం నిర్దేశిత లక్ష్యాలను నెరవేర్చడానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తామని, దీనికోసం దసరా పండుగ అనం తరం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని కూటమి ప్రభుత్వం చెబుతున్న మండలం లో వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు కల్పించే ఫీల్డ్ అసిస్టెంట్లను నేటికీ ఏర్పాటు చేయకపోవడం తో వ్యవసాయ కూలీలు, రైతులు తీవ్ర ఇబ్బందుల గురి అవుతున్నారని సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసా య పనులు పూర్తి అయిన అనంతరం స్థానిక వ్యవసాయ కూలీలకు జాతి ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజులు పని కల్పించి వారికి జీవనోపాధి అందించడం జరిగేదన్నారు. జాతీయ ఉపాధి హామీ పనులు నిర్వ హణ పర్యవేక్షణ ను ఫీల్డ్ అసిస్టెంట్లు చేపట్టే వారిని అన్నారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు అందించడంలో అత్యంత ప్రాధాన్యత గల ఫీల్డ్ అసిస్టెంట్ల ను నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి చేపట్టకపోవడంతో మండల వ్యాప్తంగా పలు ఇబ్బందికర పరిస్థితి నెలకొందని తెలిపారు. గత 4 నెలలుగా ఫీల్డ్ అసిస్టెంట్లు లేకపో వడంతో వ్యవసాయ కూలీలు పనులు లభించక చంత్రం లేని స్థితిలో వలస పోతున్నారని, ఉపాధి పథకం ద్వారా పండ్ల తోటల సాగు చేసుకోవాలనే రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. మండలంలో నెలకొన్న ఈ పరిస్థితులను ప్రభుత్వం అధికారులు గుర్తించి తక్షణమే ఫీల్డ్ అసిస్టెంట్లను నియ మించాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలో సుమారు 25,000 మంది ఉపాధి కూలీలు ఉన్నారని, వందలాది మంది రైతులు పండ్ల తోటల పెంపకం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. అనంతరం ఈ మేరకు ఎంపీడీవో విజయభాస్కర్ కు వినతిపత్రం అందజేశారు.

## విజయదశమికి 12వ పీఆర్సీని ప్రకటించాలి.. ఏపీటీఎఫ్ డిమాండ్




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఏపిటిఎఫ్ అనంతపురం జోనల్ శాఖ సమావేశం స్థానిక ఉపాధ్యాయ భవన్ లో జిల్లా కార్యదర్శి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి నరసింహులు జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ హాజరై ప్రసంగిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నా 12వ పిఆర్సి2023 జులై1నుండి అమలు కావాల్సి ఉన్నప్పటికీ నేటికీ అమలుకు నోచుకోకుండా మద్యంతర భృతి కూడా ఇవ్వకపోవడాన్ని ఏపిటిఎఫ్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుంది అదే విధంగా , సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న డి ఏ లు పిఎఫ్ ఏపీజిఎల్ఐ లోన్లు ఇతర ఆర్థిక సౌలభ్యాల విషయంలో తగిన నిర్ణయం తీసుకొని అమలు చేయకుండా ఉద్యోగ ఉపాధ్యాయ సహకారంతోనే అధికారంలోకి వచ్చామన్న ఫ్రెండ్లీ ప్రభుత్వం వారి పట్ల సానుకూల నిర్ణయం చేయకపోవడంతో ఏ పి టి ఎఫ్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తామని తెలుపుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామీణ విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేస్తున్న జీవో నెంబర్ 117 ని తక్షణమే రద్దు చేసి విద్యారంగాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తూ ఉపాధ్యాయ ఖాళీలను మెగా డీఎస్సీ నిర్వహించి పూరిస్తామని తెలిపిన ప్రభుత్వం ఆ కార్యక్రమం నత్త నడకనే కొనసాగిస్తూ 2023 జూలై 1 నుండి అమలు కావాల్సిన 12వ పిఆర్సి గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ తూ తూ మంత్రంగా కమిటీ అపాయింట్ చేసినప్పటికీ నేటి వరకు ఎలాంటి చలనం లేకపోగా నేటి ప్రభుత్వం దాన్ని ఉపాధ్యాయ ఉద్యోగుల పట్ల స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పిస్తూ ఆ దిశగా అడుగులు వేస్తుంది అనుకుంటే ఈ ఆశలు కూడా నెరవేరే జాడ దరిదాపుల్లో లేకుండా నేడు ఎలాంటి ప్రకటన చేయక పోవడాన్ని ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కావున ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఉపాధ్యాయ ఉద్యోగులకు అమలు కావాల్సిన 12వ పిఆర్సిని వెంటనే ప్రకటించాలని అప్పటివరకు 30 శాతం ఐఆర్ ఇవ్వాలని ఏపీటీఫ్ అనంతపురం జిల్లా శాఖ డిమాండ్ చేసింది. కార్యక్రమంలో ఏపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రమణ ఆడిట్ కమిటీ కన్వీనర్ వన్నప్ప జిల్లా నాయకులు శ్రీనివాసులు లక్ష్మీనారాయణ హిమగిరి ప్రసాద్ ఈశ్వరయ్య చిదంబరెడ్డి హనుమంతు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ విస్తృత సేవలు అందించండి

### ఎంపీడీవో రవి ప్రసాద్‌ను కలిసిన తెదేపా నాయకులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారికి విస్తృత సేవలు అందించాలని తెదేపా నాయకులు చిరంజీవి ఆకాంక్షించారు. ఇటీవల కొత్తగా బాధ్యతలు తీసుకున్న మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రవి ప్రసాద్ ను తెదేపా నాయకులు చిరంజీవి బూదగవి గ్రామ పార్టీ శ్రేణులతో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిరంజీవి ఎంపీడీవోను శాలువతో సత్కరించి, ఆయనకు బూదగవి సూర్యనారాయణ స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసి, మండలాన్ని అభివృద్ధి పథం వైపు తీసుకెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామపంచాయతీలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు కృషి చేయాలని కోరారు. ఎంపీడీవో రవి ప్రసాద్ మాట్లాడుతూ మండల ప్రజలకు అన్ని విధాల ప్రభుత్వ సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు సలహాలు సూచనలు, వారి చొరువతో మండలంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేసేందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా శ్రేణులు భీమన్న, తిమ్మప్ప, రామాంజనేయులు, అఖిల్, లాలూ స్వామి, గాది లింగ తదితరులు పాల్గొన్నారు.



## పేథాలజీ పి. జి డాక్టర్ కేశవరావుకు జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి

### అభినందించిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పాండిచ్చేరిలోని శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల మరియు రీసెర్చ్ సెంటర్ లో జాతీయస్థాయిలో జరిగిన నిరంతర వైద్య విద్య సదస్సు లో ప్రభుత్వ మెడికల్ కళాశాల అనంతపురం పేథాలజీ వైద్య విభాగం ప్రథమ సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థి డాక్టర్ కేశవరావు పోస్టర్ ప్రజెంటేషన్ లో జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి సాధించినట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. పెథాలజీ వైద్య విభాగం సిబ్బందిని, డాక్టర్ కేశవరావును తన ఛాంబర్ కు పిలిపించుకొని పుష్పగుచ్ఛంతో వారిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్యరావు మాట్లాడుతూ ఈ విజయం కళాశాల సాధిస్తున్న ప్రగతికి నిదర్శనమని, ఇది అనంత వైద్య కళాశాలకు గర్వకారణమని, ఈ విజయము లో డాక్టర్ కేశవరావు పరిశోధనలపై శిక్షణ ఇచ్చిన ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ శివ శంకర్ నాయక్, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ భవాని, డాక్టర్ శ్రావణి, డాక్టర్ పూర్ణచంద్రశేఖర్, డాక్టర్ టిసిఎస్ సుమన్ కుమార్, డాక్టర్ దివ్య, డాక్టర్ చైతన్య లను అభినందించారు. దేశవ్యాప్తంగా 200 మంది పరిశోధనల పోస్టర్ ప్రజెంటేషన్ లో డాక్టర్ కేశవరావు ప్రథమ బహుమతి పొందడం అభినందనీయమని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు తో పాటు, వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్ లు తెలిపారు.

## పేద కుటుంబాలకు నిత్య సురభి చేయూత...

### రెండు నెలలకు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను ఓ పేద కుటుంబానికి అందించారు. అనంతపురం నగరంలోని ఓ థియేటర్లో పని చేస్తున్న లక్ష్మీ, భర్త శ్రీనివాసులు దంపతులకు ఒక బాబు, పాప ఉన్నారు. బాబుకు అనారోగ్యం కారణంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఈ కుటుంబ పరిస్థితులు నిర్మలమురళి దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో దసరా పండుగను సంతోషంగా చేసుకోవాలని ఉద్దేశంతో గురువారం నిర్మలమురళి వేణుగోపాల్ నగర్ లోని థియేటర్ వద్ద వారికి రూ. 10 వేలు విలువచేసే రెండు నెలలకు సరిపడా 40 రకాల వస్తువులు అందించారు. ట్రస్ట్ సభ్యులు సౌజన్య, హరినాథ్ రెడ్డి వారి పెళ్లిరోజును పురస్కరించుకొని వారి సహకారంతో కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. ఆపదలోనూ అవసరంలోనూ ఉన్న పేదలకు ప్రతి ఒక్కరు సహాయం చేయాలని కోరారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు మరింత సేవ చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ట్రస్ట్ చేస్తున్న సేవలను గుర్తించి శ్రీ సాయి గణేష్ ఉత్సవ సమితి వారు నిత్యసురభి ట్రస్ట్ కు రెండు ప్యాకెట్ల బియ్యం అందించారన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఉమా, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి త్రిచక్ర వాహనం అందజేత



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** దివ్యాంగులు స్వశక్తితో సమాజంలో ముందుకు సాగేలా వారికి చేయూతనివ్వాలని వృద్ధులు, వికలాంగులు, హిజ్రాల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యస్.అబ్దుల్ రసూల్ పిలుపునిచ్చారు. ఎన్‌కేసీ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం జిల్లా వికలాంగులు, హిజ్రాల సంక్షేమ శాఖ కార్యాలయంలో పేద దివ్యాంగుడు బాషాకు త్రిచక్ర వాహనాన్ని ఏడీ అందజేశారు. ఈ సందర్భంగా ఏడీ యస్.అబ్దుల్ రసూల్ మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటూ, స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో సమాజంలో అన్ని రంగాల్లో వెనుకబడిన దివ్యాంగులు, అనాథవృద్ధులు, హిజ్రాల సంక్షేమం కోసం కృషిచేస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా ఎన్‌కేసీ సేవా సమితి ప్రధాన కార్యదర్శి కమల్‌నాథ్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మహాబోధి కృష్ణమూర్తి, ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ అధ్యక్షులు కె.పి.రాజు, కళాకారుడు, పాత్రికేయులు తోట నాగరాజు, కె.అనిల్ కుమార్ రెడ్డి, షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్ తరిమెల రాజు, శంకర్ రెడ్డి, సుధాకర్, రమేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి లో ఘనంగా 8 వ రోజు శరన్నవరాత్రి పూజలు



**హిందూపురం మేజర్ న్యూస్:** లేపాక్షి మండలం లోని దుర్గా వీరభద్ర స్వామి ఆలయంలో విజయదశమి పురస్కరించుకొని శరన్నవరాత్రులలో భాగంగా గురువారం 8 వ రోజు దుర్గా దేవి అమ్మ వారు అలంకరణలో ప్రత్యేక పూలతో అలంకరణ,పూజ కార్యక్రమాలు నిర్వహిం చారు. ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో ఆలయ సందర్శనకు విచ్చేసిన భక్తులకు అన్నసమర్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్ లు, ఆలయ నిర్వహణ అధికారి నరసింహమూర్తి, పురావస్తు శాఖ అధికారి రాము, రమా నందన్ మిత్రమండలం, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# పేద ప్రాణాలు అంటే లెక్కే లేదా..?

**అల్ట్రా సౌండ్ స్కానింగ్ తీయడంలో తీవ్ర నిర్లక్ష్యం**

**ఆసుపత్రి వర్గాల తీరుపై రోగుల ఆందోళన**

**గంటల తరబడి నిరీక్షిస్తే కనీస వైద్యం అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం**

**పేద ప్రజలకు వైద్యం అందని ద్రాక్షగా మారింది**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అల్ట్రాసౌండ్ స్కానింగ్ కోసం వచ్చిన రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎందుకు నిదర్శనం గురువారం సింగనమల నియోజకవర్గం లోని నార్పల మండల కేంద్రానికి చెందిన ముస్లిం వలి అనే రోగి అల్ట్రా సౌండ్ స్కానింగ్ కోసం వచ్చాడు. ఉదయం 8 గంటలకు ఆసుపత్రికి చేరుకుంటే వివిధ పరీక్షలు చేసిన అనంతరం వైద్యులు అతనికి అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయించమని ఆదేశించారు. గత 15 రోజుల క్రితం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే చిన్నపాటి శస్త్ర చికిత్స చేశారన్నారు. శస్త్ర చికిత్స అనంతరం వెనుక వీపు కింద భాగంలో మరో ప్రమాదకరమైన గడ్డ రావడంతో భయభ్రాంతులకు గురైన అతను మరోసారి ఆసుపత్రికి చేరుకున్నాడు. దీంతో పరీక్షించిన వైద్యులు అతని పరిస్థితి అత్యంత విషమంగా ఉందని అతనికి అల్ట్రాసౌండ్ స్కానింగ్ వెంటనే చేసి అందించాలని సూచించారు. దీంతో అతను ఉదయం 9 గంటల సమయంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఉన్న అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రానికి తన భార్య రసూల్ బి తో కలిసి చేరుకున్నాడు. అత్యంత దయనీయమైన పరిస్థితి ఉన్నప్పటికీ అతను ఆసుపత్రిలో తీవ్రమైన నిరీక్షణ చేశాడు. నిర్లక్ష్యం వహించిన సిబ్బంది గంటల తరబడి వేచి ఉన్న అతనిపై కనీస అవగాహన కూడా లేకుండా ప్రస్తుతం చేసేందుకు వీలుకాదని తిరిగి రేపు రావాలని సూచించారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన అతను పేద ప్రజల ప్రాణాలు అంటే ఆసుపత్రి వర్గాలకు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ కన్నీటి పర్యంతమైతే ఆవేదన వ్యక్తం చేశాడు. గంటల తరబడి వేచి ఉన్న తమలాంటి పేద ప్రజలకు వైద్యం అందించాలంటే ఆసుపత్రి వర్గాలకు కనీస కనికరం కూడా లేకుండా వ్యవహరిస్తున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. తమ ప్రాణాలు అంటే కనీసం వారికి లెక్క లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. గంటల తరబడి వేచి ఉన్న ఎలాంటి ఫలితం లేకపోవడంతో కన్నీటి పర్యంతమై అతను వెనుదిరిగాడు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్లక్ష్యం నీడన అధికారులు సిబ్బంది తమ విధులను నిర్వహిస్తూ పేదలకు అందించాల్సిన వైద్యాన్ని అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారంటూ మండిపడ్డారు.

### పేద ప్రజల ప్రాణాలు అంటే లెక్కలేదు

ఆసుపత్రి వర్గాలకు పేద ప్రజల ప్రాణాలు అంటే లెక్కలేదు దీంతో ఆసుపత్రిలో తమకు వైద్యం అందుతుందా లేదా అని అనుమానం కలుగుతోందంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. గంటల తరబడి వేచి ఉన్నతనను ఆసుపత్రి వర్గాలు చంపేందుకు కూడా వెనుకాడరని భావిస్తూ తాను వెళ్ళిపోతున్నానని బాధతో తన ఆవేదనను వ్యక్తం చేశాడు.



• ముష్కిన్ వలి, నార్పల



# హార్టికల్చర్ హబ్‌గా కళ్యాణదుర్గాన్ని తీర్చిదిద్దుతాం

**- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు**

**పండ్ల మొక్కల పెంపకానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీఠ**

**3,550 ఎకరాల్లో పండ్ల మొక్కల పెంపకానికి ప్రణాళికలు సిద్ధం చేయండి**

**ఈ నెల 15న పల్లె పండుగ కార్యమాన్ని బ్రహ్మసముద్రం, శెట్టూరు మండలాల్లో జిల్లా కలెక్టర్ ద్వారా ప్రారంభిద్దాం - అమిలినేని సురేంద్రబాబు**

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన మన కళ్యాణ దుర్గం నియోజకవర్గాన్ని హార్టీ కల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతామని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు అన్నారు. కళ్యాణదుర్గం హార్టీ కల్చర్ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని అందులో భాగంగానే మన నియోజకవర్గానికి హార్టికల్చర్ ద్వారా 3550 ఎకరాలలో పండ్ల మొక్కల పెంపకానికి అనుమతులు వచ్చాయని రైతులు సద్వినియోగం చేసుకుని పండ్ల మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. నేడు హార్టికల్చర్ పీడి,



హార్టికల్చర్ సిబ్బంది, ఎంపీడీవోలు, ఉపాధి సిబ్బందితో ప్రజావేదిక వద్ద ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందించే రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకునేలా క్షేత్ర స్థాయిలో సిబ్బంది పనిచేయాలని, ఏ ఒక్కరికి ఇబ్బంది లేకుండా అధికారులు ఎలాంటి ప్రలోబాలకు లొంగకుండా పనిచేయాలన్నారు. రైతుల పొలాల్లో ఉపాధి పథకం ద్వారా పంటకుంటలు ఏర్పాటు చేసుకునేలా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే అమిలినేని సూచించారు. ఈ నెల 15న పల్లె పండుగ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ద్వారా బ్రహ్మసముద్రం, శెట్టూరు మండలాల్లో ప్రారంభిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో అధికారులు హాజరయ్యారు.



# రతన్ టాటా మృతి భారతీయులందరికీ తీరని లోటు

**నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రతన్ టాటా మృతి భారతీయులందరికీ తీరని లోటని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం పేర్కొన్నారు.రతన్ టాటా మృతి పట్ల నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్లో రతన్ టాటా చిత్రపటానికి మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య,కమిషనర్ నాగరాజు లతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ ప్రముఖ పారిశ్రామికవేత్తగా, మనవతావాదిగా దాతృత్వం కలిగిన గొప్ప మనిషి రతన్ టాటా అని కొనియాడారు. రతన్ టాటా పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సైపుల్లా బేగ్,కమల్ భూషణ్ నరసింహులు, రహంతుల్లా,అనిల్ కుమార్ రెడ్డి,ఈఈలు రాధా కృష్ణ ,షాకిర్,డిఈ సుభాష్ చంద్రబోస్, మేనేజర్ లక్షిదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఐ.అండ్.పీఆర్ కార్యాలయంలో ఘనంగా ఆయుధపూజ

**అనంతపురం మేజర్ న్యూస్:** దసరా ఉత్సవాల సందర్భంగా విజయదశమి పండుగ ముందు నిర్వహించే ఆయుధపూజ కార్యక్రమాన్ని నగరంలోని గుల్జర్ పేటలో రైతు బజార్ వద్దనున్న ఐ.అండ్.పీఆర్ (సమాచార మరియు పౌర సంబంధాల శాఖ) కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయుధపూజ సందర్భంగా వాహనాలను శుభ్రం చేసి ఐ.అండ్.పీఆర్ డిఐపీఆర్ఓ పి.గురుస్వామి శెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐపీఆర్ఓ పి.గురుస్వామి శెట్టి మాట్లా డుతూ కార్యాలయ సిబ్బందికి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ పి.రమేష్ బాబు, పీఆర్ఓ వి.సూర్యనారాయణరెడ్డి, ఏపీఆర్ఓ బి.హరినాథ్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ వై.ప్రభావతి, జూనియర్ అసిస్టెంట్ చాంద్ భాష, టైపిస్టు దుర్గా సుహాసిని, దామోదర్ రెడ్డి, ఆఫీస్ సబార్డినేట్లు కోటప్ప, అమ్మనమ్మ, రాజారావు, నజీర్, డ్రైవర్లు భాస్కర్, కాశిం, తదితరులు పాల్గొన్నారు.





# నరసింగానందపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి

**ప్రజా సంఘాలు డిమాండ్**

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో డిప్యూటీ సూపరిండెంట్ వారి కార్యాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అఖిల భారత ఫ్రీడం ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ అధ్యక్షతన మొహమ్మద్ ప్రవక్త పై విద్వేష వాఖ్యలు చేసిన మతవిద్వేషి యతీ నరసింగానందపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని ప్రజా సంఘాలు నిరసన తెలుపుతూ టూ టౌన్ సీఐ కరీం భాష కు ఫిర్యాదు చేశారు. పట్టణ ప్రముఖులు చైతన్య గంగిరెడ్డి, న్యాయవాది వాల్మీకి శివకుమార్, క్రైస్తవ సంఘం మింటూమనోజ్ పాస్టర్ సూర్య ప్రకాష్, సీపీఐ వినోద్ కుమార్, బీఎస్పీ హనుమంతు ఎస్సీఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ రామకృష్టప్ప, బీసీ సెల్ జిల్లా, పార్లమెంట్ రామాంజి నేయులు ప్రజా సంఘాల నాయకులు ఈ మత విద్వేష వాఖ్యలపై ఖండిస్తూ మతోన్మాది నరసింగా నంద్ పై దేశద్రోహం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాల ని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంఘాలు మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్య సామ్యవాద లౌకిక గణతంత్ర దేశం ఇక్కడ అన్ని మతాలు సమానం రాజ్యాంగం అన్ని మతాలను సంస్కృతులను ఆచారాలను పాటించవచ్చని ఎవరికి నచ్చిన మతాలను అవసలంబిస్తూ మత స్వేచ్ఛను ప్రసాదించింది. గత కొద్దిరోజుల క్రితం ఉత్తరప్రదేశ్ లోని ఘజియా బాద్‌లో యతీ నర్సింగానంద్ అనే వ్యక్తి ఇస్లాం దైవ సందేశహరుడు మొహమ్మద్ ప్రవక్త సొల్లల్లాహు అలైహి వసొల్లం వారిని మరియు ఇస్లాం దివ్య గ్రంథం ఖురాన్ ను దూషించి మత సామరస్యానికి దేశ సుస్థిరత కు జాతీయ సమైక్యతకు భంగం కలిగించి దేశ అభివృద్ధికి ఆటంకం కిలిగిస్తూ దేశంలో మత ఉద్రిక్తలకు పాల్పడుతున్నాడు కావున తమరు ఇతని మీద కేసు నమోదు చేయాలని ప్రజా సంఘాల తరుపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అహలే సున్నతుల్ జమాత్ కమిటీ అధ్యక్షుడు దౌలా సాబ్, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి మకాన్‌దార్ ఇమ్రాన్ అలీ ఖాన్, ఉబెదుల్లా హుసేన్, టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన సంఘం సభ్యులు షేక్ షబ్బీర్, సమాజ్ వాది నాయకుడు షౌకత్, మానవ హక్కుల సంఘం రఫీక్, హ్యూమనిజం అజ్మతుల్లా ఖాన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జమీల్, వైఎస్సార్ సీపీ అమానుల్లా, సెల్ ఫోన్ అసోషియేషన్ ఇబ్రహీం, ముసవ్విర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# లోకమాత పాహిమాం.. పాహిమాం..

**దుర్గాదేవిగా దర్శనమిచ్చిన చౌడేశ్వరి దేవి..**

**మహిషాసుర మర్దినిగా సత్య చౌడేశ్వరి దేవి..**

**సత్యనారాయణ స్వామి దేవాలయంలో బంగారు లేసులతో ప్రత్యేక అలంకరణ**

**నయన మనోహర అలంకరణలో కొల్హాపూర్ లక్ష్మీదేవి**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవ రోజు గురువారం అమ్మవారి దేవాలయాలు కిటకిటలాడాయి. లోకమాత పాహిమాం పాహిమాం అంటూ భక్తజనం అమ్మవారి శరణు కోరారు. అనంతపురం గుత్తి రోడ్డు శ్రీ చౌడేశ్వరి





దేవి ఆలయంలో అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నరసనాయని కుంట లో వెలసిన సత్య చౌడేశ్వరి దేవి మహిషాసుర మర్దని అలంకరణలో భక్తులకు సాక్షాత్కరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. హెచ్ ఎల్ సి కాలనీ అక్కల్ కొట్ పులి స్వామి ఆశ్రమంలో శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు విజయకుమార్ భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతపురం శివ బాలయోగి ఆశ్రమంలో అనంతేశ్వరి దేవి మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ అధ్యక్షులు అరవింద్, ఉపాధ్యక్షులు దేవరాజు ప్రత్యేక పూజలు మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అశోక్ నగర్ శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో అమ్మవారు బంగారులేసులతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ అధ్యక్షులు ఫణిరాజ్, కిషోర్, జగన్నాథ్, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు తిరువీధుల జగదీష్, బద్రి తదితరులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కొత్తూరు అమ్మవారి శాలలో ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.









**2024.2026టీడీపీ పార్టీ సభ్యత్వాన్ని అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుబాటి ప్రసాద్ చేతుల మీదుగా పునరుద్ధరణ చేయించుకున్న మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి మోహన్.**

● అనంతపురం విద్య మేజర్ న్యూస్






## ఆటోను ఢీకొన్న బస్సు ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని కురుగుంట జాతీయ రహదారి వద్ద ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో అనంతపురం నగరానికి చెందిన కళ్యాణ్ అనే ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన అతనిని నేషనల్ హైవే అథారిటీ వారి అంబులెన్స్ ద్వారా అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అతని పరిస్థితి అత్యంత విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అమడగూరులో ఫుట్‌పాత్‌ను ప్రారంభించిన కర్ణాటక ఎమ్మెల్యే క్రిష్టప్ప

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ ప్రాంతం వరకు ఫుట్ పాత్ సౌకర్యం లేక మండల ప్రజలు, విద్యార్థులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక సర్పంచ్ షబ్బీర్ ఫుట్ పాత్ విషయంపై కర్ణాటక ఉత్తర హల్లి ఎమ్మెల్యే క్రిష్టప్ప మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దర్శనానికి విచ్చేసిన సందర్భంగా ఫుట్ పాత్ విషయం విన్నవించు కోగా ఇందుకు స్పందించిన కర్ణాటక ఎమ్మెల్యే కిష్టప్ప వెంటనే దాదాపు రెండు లక్షలా 25 వేల రూపాయలు డబ్బులు వెచ్చించి ఫుట్ పాత్ కోసం తన సొంత డ బ్బులను ఖర్చు చేశారు. దీనికి తోడు సర్పంచు షబ్బీర్ స్థానిక నాయకులు సహకారంతో దాదాపు 5 లక్షల రూపాయలు వెచ్చించి ఫుట్ పాత్ పనులను జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ ప్రాంతం వరకు అత్యంత సుందరవం తంగా ఫుట్ పాత్ పనులను పూర్తి చేశారు. గురువారం కర్ణాటక ఎమ్మెల్యే చేతుల మీదుగా ఫుట్ పాత్ను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కర్ణాటక ఎమ్మెల్యే కృష్ణప్ప



మాట్లాడుతూ చౌడేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో అమడగూరు ప్రజలు సౌకర్యం కోసం ఫుట్ పాత్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు అమ్మ వారి ఆశీస్సులతో శ్రీకరంచుడ తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షబ్బీర్, స్థానిక నాయకులు దొడ్డం మూర్తి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.